DATE: 26-03-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 2
సంచిక(Issue) : 265

పేజీలు - 08
వెల: రూ 5/-

prajamantalu.com

శనివారం 26 మార్చి, 2022

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



కొనసాగుతున్న మహాకుంభ సంప్రోక్షణ
28న యాదాద్రికి రానున్న సీఎం కేసీఆర్

2లో



విద్యుత్ ఛార్జీలపై బీజేపీ నిరసనలు
రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు.. దిష్టిబొమ్మల దహనం

2లో

## హైదరాబాద్‌తో కలసి పనిచేయనున్న బోస్టన్

### అమెరికా పర్యటనలో పలు ఒప్పందాలు చేసుకున్న కేటీఆర్



బోస్టన్,మార్చి25: హైదరాబాద్ నగరంతో కలిసి పని చేసేందుకు అమెరికాలోని బోస్టన్ సిటీ ముందుకు వచ్చింది. బోస్టన్‌లో ఆరోగ్య రంగంపై జరిగిన గ్లోబర్ ఇన్నోవేషన్-2022 సదస్సులో పాల్గొన్న మసాచుసెట్స్ గవర్నర్ చార్లీ బేకర్.. మంత్రి కేటీఆర్‌కు ఈ మేరకు హామీఇచ్చారు. హైదరాబాద్‌కు, బోస్టన్ నగరానికి మధ్య అనేక సారూప్యతలు ఉన్నాయని ఆయన చెప్పారు. ముఖ్యంగా హైదరాబాద్ తరహాలోనే బోస్టన్‌లో కూడా ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఐటీ రంగాలకు చెందిన అనేక కంపెనీలు పని చేస్తున్నాయన్నారు. రెండు రాష్ట్రాల మధ్య పెట్టుబడులకు సంబంధించిన పరస్పర అవకాశాలను పరిశీలించడంతో పాటు లైఫ్ సైన్సెస్ ఫార్మా కంపెనీల మధ్య అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడం వంటి కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉందని చార్లీ బేకర్ పేర్కొన్నారు. తద్వారా ఈ రంగంలో అనేక నూతన పరిశోధనలు, ఆవిష్కరణలు వచ్చే అవకాశం ఉందన్నారు. బోస్టన్‌లో హెల్త్ రికార్డుల డిజిటలీకరణ కొనసాగుతుందని, తద్వారా అక్కడి పౌరులకు అనేక ప్రయోజనాలు కలుగుతున్నయన్న విషయాన్ని బేకర్ ప్రస్తావించారు. ముఖ్యంగా కరోన సంక్షోభ సమయంలో ఈ డిజిటల్ హెల్త్ రికార్డుల వలన వేగంగా వారికి చికిత్స అందించేందుకు అవకాశం కలిగిందని చెప్పారు. ఇరు నగరాల మధ్య

- మిగతా 2లో



## శ్రీలంకలో ఆకలి కేకలు

### ఆకాశాన్నంటిన నిత్యావసర ధరలు

### రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర ధరలు

**కొలంబో,మార్చి25:** పొరుగుదేశం శ్రీలంకలో చీకటి రోజులు అలముకున్నాయి. లంకేయుల ఆకలి కేకలు మిన్నంటాయి. నిత్యావసర ధరలు ఆకాశాన్నంటాయి. ప్రజలు ఆకలి అనే అంధకారంలో జీవిస్తున్నారు. కడుపు మంటతో రోదిస్తున్నారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర ధరలతో గగ్గోలు పెడుతున్నారు. కిలో బియ్యం.. 500 రూపాయలు, కిలో చక్కెర 290, 400 గ్రాముల పాలపొడి 790 రూపాయలు.. కప్ టీ 100 రూపాయలు, 12.5 కిలోల వంట గ్యాస్ 4119 రూపాయలు పలుకుతుంది.

- మిగతా 2లో

## యుద్ధాన్ని విరమించనున్న రష్యా!!



కీవ్,మార్చి25: ఓవైపు దేశంలో యుద్ధానికి వ్యతిరేకంగా ఉద్యమాలు పెరిగిపోతున్నా.. తన ఆంతరంగిక బృందంలోని పలువురు పుతిన్ యుద్ధ కాంక్షకు వ్యతిరేకంగా ఆయనకు దూరమవుతున్నా.. పుతిన్ యుద్ధానికి ముగింపు పలికే దిశగా సమాలోచనలు చేయడం లేదని అంతర్జాతీయ మీడియా కథనాలు రాస్తోంది. పలు దేశాలు విధించిన ఆంక్షలొకవైపు.. నెల రోజుల యుద్ధంతో తలెత్తిన సంక్షోభం మరోవైపు కొనసాగుతున్న పుతిన్

- మిగతా 2లో



## మరోమారు పెరిగిన పెట్రో ధరలు

### ఒక్కరోజు గ్యాప్‌తో మూడోరోజు ధరల వాత

### కేంద్రమంత్రి వ్యాఖ్యలపై నెటిజన్ల మండిపాటు

న్యూఢిల్లీ,మార్చి25: పెట్రోల్, డీజిల్ ధరలు మరోసారి పెరిగాయి. ధరల పెంపుదలకు ఒక్కరోజు బ్రేక్ ఇచ్చిన దేశీయ చమురు కంపెనీలు తాజాగా లీటరు పెట్రోల్, డీజిల్‌పై 80 పైసల చొప్పున వడ్డించాయి. దీంతో ఈ వారంలో పెట్రో, డీజిల్ ధరలు పెరగడం ఇది మూడోసారి. తాజా పెంపుతో దేశరాజధాని ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.97.81, డీజిల్ ధర రూ.89.07కు చేరాయి. ముంబైలో పెట్రోల్ రూ.112.51, డీజిల్ రూ.96.70గా ఉన్నాయి. ముంబైలో పెట్రోల్ రూ.112.51 (84 పైసలు), డీజిల్ రూ.96.70గా (85 పైసలు) ఉన్నాయి. చెన్నైలో 76 పైసల చొప్పున పెరగడంతో పెట్రోల్ రూ.103.67, డీజిల్ రూ.93.71, కోల్‌కతాలో పెట్రోల్ రూ.106.34 (84 పైసలు), డీజిల్ రూ.91.42 (80 పైసలు)కి చేరాయి. ఇక హైదరాబాద్‌లో లీటరు పెట్రోలుపై 90 పైసలు, డీజిల్‌పై 87 పైసల చొప్పున అధికమయ్యాయి. దీంతో పెట్రోలు ధర రూ.110.91, డీజిల్ రూ.97.23కు చేరాయి. కాగా, దేశంలో గతేడాది నవంబర్ 4వ తేదీ తర్వాత మొదటిసారిగా మార్చి 22న పెట్రోల్, డీజిల్ ధరలు అధికమయ్యాయి. మార్చి 23న కూడా చమురు కంపెనీలు ధరలు పెంచాయి. తాజా పెంపుతో మూడు రోజుల్లోనే లీటరు పెట్రోల్, డీజిలు ధరలు రూ.2.40 చొప్పున పెరిగాయి. అయితే అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరిగిపోవడంతో చమురు కంపెనీలు లీటరు డీజిలుపై రూ.13.1 నుంచి రూ.24.9 వరకు, పెట్రోలుపై రూ.10.6 నుంచి రూ.22.3 వరకు వడ్డించే అవకాశం ఉన్నదని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడాన్ని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి సమర్థించుకొన్నారు. అంతర్జాతీయ మార్కెట్లలో చమురు ధరల పెరుగుదలకు అనుగుణంగానే ఈ ధరలను పెంచామని, ఒకవిధంగా చూస్తే తాము పెంచిన ధరలు తక్కువేనని చెప్పుకొచ్చారు. ఈ మేరకు గురువారం లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు. 'ఏప్రిల్ 2021 నుంచి ఫిబ్రవరి 2022 మధ్య అంతర్జాతీయ విపణిలో ద్రవ సహజవాయువు (ఎల్ఎన్‌జీ) ధరలు 37 శాతం కంటే ఎక్కువ పెరిగాయి. కరోనా సంక్షోభం, ఆ తర్వాత రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ఈ పరిస్థితి వచ్చింది. అయినప్పటికీ, బంకుల్లో మేము పెట్రో ధరలను 5 శాతం మాత్రమే పెంచాం' అని పురి తెలిపారు. వంటగ్యాస్ సిలిండర్ ధర పెంపుపై కూడా వివరణ ఇచ్చారు. 'ఏప్రిల్ 2020 నుంచి మార్చి 2022 మధ్య అంతర్జాతీయ మార్కెట్లో ఎల్పీజీ ధర 285 శాతం పెరిగింది. అయితే, గడిచిన ఆరు మాసాల్లో 37 శాతం మాత్రమే పెంచాం' అని పేర్కొన్నారు. వినియోగదారులకు అందుబాటు ధరలోనే పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పెట్రోపెంపుపై

- మిగతా 2లో

## నవోదయ విద్యాలయాల ఏర్పాటులో వివక్ష

పార్లమెంటులో వాయిదా తీర్మానంపై చర్చకు పట్టు

అనుమతించక పోవడానికి నిరసనగా టీఆర్ఎస్ వాకౌట్

గాంధీ విగ్రహం ముందు ప్లకార్డులతో నిరసన

తెలంగాణ పట్ల కేంద్రం నిర్లక్ష్యంపై మండిపడ్డ నామా




**న్యూఢిల్లీ,మార్చి25:** నవోదయ విద్యాలయాల ఏర్పాటులో కేంద్రం నిర్లక్ష్యపూరిత వైఖరికి నిరసనగా పార్లమెంటు ఉభయ సభల నుంచి టిఆర్ఎస్ వాకౌట్ చేసింది. ఉభయసభల్లో వాయిదా తీర్మానాలు ఇచ్చిన టిఆర్ఎస్ చర్చకు పట్టుబట్టింది. అయితే వీటిని ఉభయసభల్లోనూ తిరస్కరించారు. దీంతో వాకౌట్ చేసిన ఎంపిలు పార్లమెంట్ గాంధీ విగ్రహంముందదు నిరసనకు దిగారు. ప్లకార్డులు పట్టుకునినిరసన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు నవోదయ విద్యాలయాలు కేటాయించాలని టీఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వర్ రావు డిమాండ్ చేశారు. తెలంగాణ బిడ్డలు భారతీయులు కాదా? ఎందుకీ వివక్ష? అని కేంద్రాన్ని ఎంపీ నామా నిలదీశారు. తెలంగాణలో నవోదయ విద్యాలయాల ఏర్పాటుపై ఉభయ సభల్లో టీఆర్ఎస్ ఎంపీలు వాయిదా తీర్మానం ఇచ్చుచారు. దీనిపై చర్చించాలని పట్టుబట్టారు.

- మిగతా 2లో

## యూపి సీఎంగా యోగి ఆదిత్యనాథ్ ప్రమాణం

### ఉప ముఖ్యమంత్రులుగా బ్రిజేష్ పాఠక్, కేశవ్ ప్రసాద్ మౌర్య

### మొత్తం 52మంది మంత్రులతో ప్రమాణం చేయించిన గవర్నర్

### హాజరైన ప్రధాని మోడీ, అమిత్ షా, ఇతర ముఖ్యమంత్రులు



లక్నో,మార్చి25: ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా యోగి ఆదిత్యనాథ్ శుక్రవారంనాడు ప్రమాణస్వీకారం చేశారు. విజయవంతంగా ఐదేళ్ల పాలన పూర్తి చేసిన ఒక ముఖ్యమంత్రి వరుసగా రెండోసారి మళ్లీ ప్రభుత్వ పగ్గాలను చేపట్టడం గత 37 ఏళ్లలో ఇదే ప్రథమం. లక్నోలోని అటల్ బిహారీ వాజ్‌పేయి ఏకనా స్టేడియంలో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని మోదీతో సహా

- మిగతా 5లో

## ప్రజానాడి







## నేటినుంచే ఐపిఎల్ సందడి

### ముంబై వాంఖేడీ స్టేడియం వేదికగా తొలి మ్యాచ్

### ఇక ప్రేక్షకులకు పండగే పండగ

**ముంబై,మార్చి25:** క్రికెట్ అభిమానులకు ఇక పండగే పండగ. వేసవిలో పన్నీటి జల్లులా నేటినుంచి ఐపీఎల్-15 వ సీజన్ ప్రారంభం కానుంది. ముంబై వాంఖడే స్టేడియం వేదికగా చెన్నై-కోల్‌కతా మధ్య మ్యాచ్ జరగనుంది. ఇందుకోసం భారీగా ఏర్పాట్లు చేశారు. ఈ యేడు కొత్తగా రెండు ఫ్రాంఛైజీలు రావడంతో మొత్తం పదిజట్లు తలపడనున్నాయి. మరోవైపు అనేక దేశాలకు చెందిన ప్రముక క్రికెటర్లు ఈ ఐపెల్‌కు దూరంగా ఉన్నారు. శనివారం 26 నుంచి నగరంలో జరగనున్న ఐపిఎల్--2022 క్రికెట్ మ్యాచ్‌లకు సర్వం సిద్ధం అయ్యింది. తొలిమ్యాచ్ చెన్న కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య జరుగనుంది. తొలి మ్యాచ్ చెన్నై-కోల్‌కతా మధ్య తొలి మ్యాచ్ జరగనుండగా.. చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్సీ నుంచి ధోని తప్పుకున్న విషయం తెలిసిందే.. సారథ్య బాధ్యతలను జడేజాకు అప్పగిస్తున్నట్లు ప్రకటించాడు. కెప్టెన్సీ నుంచి తప్పుకున్నా ప్లేయర్, వికెట్ కీపర్‌గా ధోనీ కొనసాగుతాడని చెన్నై యాజమాన్యం ప్రకటించింది. ధోని కెప్టెన్సీలో సీఎస్కే నాలుగుసార్లు టైటిల్ గెలుచుకుంది. 2008 నుంచి చెన్నైకు కెప్టెన్ వ్యవహరిస్తున్నాడు. మరీ జడేజా సారథ్యంలో సీఎస్కే ఎలాంటి ఫలితాలు సాధిస్తుందో చూడాలి. ఇదిలావుంటే ఉగ్రవాదులు ఈ ఏడాది ఐపీఎల్ మ్యాచ్‌లను టార్గెట్ చేసినట్లు ఆరోపణలు

- మిగతా 2లో

## చలాన్ల క్లీయరెన్స్‌తో 190కోట్ల ఆదాయం



హైదరాబాద్,మార్చి25: ట్రాఫిక్ చలాన్ల రాయితీ ఆఫర్‌కు భారీ స్పందన లభిస్తోందని ట్రాఫిక్ జాయింట్ సీపీ రంగనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ఇప్పటి వరకు 1.85 కోట్ల ట్రాఫిక్ చలాన్లు క్లియర్ అయ్యాయని, చలాన్ల ద్వారా రూ.190 కోట్లు వసూలు అయినట్లు చెప్పారు. ఈనెల 31 వరకే చలాన్ల రాయితీ అవకాశం ఉందన్నారు. చలాన్ల రాయితీ పొడిగిస్తారా?

- మిగతా 2లో

# శ్రీలంకలో ఆకలి కేకలు

మొదటిపేజీ తరువాయి..

వీటిని కొనడం కాదు కదా.. వాటి ధరలను చూసే సంగం మంది ప్రజలు చస్తున్నారు. ఆకాశాన్నంటిన నిత్యావసర సరుకులు కొనలేక.. ఆకలితో పస్తులుంటున్నారు లంకేయులు. 1948లో స్వాతంత్ర్యం తర్వాత మొదటి సారి శ్రీలంక అత్యంత దయనీయ పరిస్థితి




ఎదుర్కొంటుంది. డ్రాగన్ నుంచి తీసుకున్న భారీ అప్పుల కారణంగానే శ్రీలంక దివాళా తీయడానికి గల కారణాలుగా చెప్తున్నారు విశ్లేషకులు. ఆయిల్, ఆహారం, కాగితం, పప్పులు, ఔషధాలు, ఇలా ఒక్కటేంటి ప్రతిది విదేశీ దిగుమతులపైనే ఆధారపడింది లంక. ప్రజల రోజువారీ నిత్యావసర వస్తువులను దిగుమతి చేసుకోవడానికి శ్రీలంక వద్ద మార్చి నాటికి కేవలం 2.36 బిలియన్ డాలర్లు మాత్రమే మిగిలుండంతో ఏం చేయాలో అర్థంకాక తలలు పట్టుకుంటుంది అక్కడి గవర్నమెంట్.

విద్యార్థులకు పరీక్షల నిర్వహణకు అవసరమైన పేపర్, ఇంక్ కూడా సరఫరా చేయలేని ఆందోళన పరిస్థితి నెలకొంది. రెండు వారాల క్రితం లీటర్ పెట్రోల్ ధర 50 రూపాయలు, డీజిల్ ధర 75 పెంచేయడంతో ఇప్పుడు లంకలో లీటర్ పెట్రోల్ ధర 254 రూపాయలు, డీజిల్ 176 రూపాయలకు చేరింది. ఇక శ్రీలంకలో ఇప్పటికీ 20 శాతం కుటుంబాలు కిరోసిన్ స్టవ్‌లపైనే వంట చేసుకోవడంతో .. ఇప్పుడున్న పరిస్థితుల్లో కిరోసిన్ అందుబాటులో లేక చాలా కుటుంబాలు ఆహారం వండుకోలేక తీవ్ర అవస్థలు పడుతున్నాయి. కిరోసిన్, పెట్రోల్, డీజిల్ కోసం క్యూలైన్లలో భారీగా ప్రజలు వేసిచూసే పరిస్తితి నెలకొంది.

# యూపి సీఎంగా యోగి ఆదిత్యనాథ్ ప్రమాణం

మొదటిపేజీ తరువాయి..

కేంద్ర మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, సాధుసంతులు, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ముఖ్యమంత్రిగా యోగి ఆదిత్యనాథ్ చేత గవర్నర్ ఆనంది బెన్ పటేల్ ప్రమాణస్వీకారం చేయించారు. ఉప ముఖ్యమంత్రులుగా బ్రిజేష్ పాఠక్, కేశవ్ ప్రసాద్ మౌర్య ప్రమాణ స్వీకారం చేశారు. యోగి ఆదిత్యనాథ్ 52 మందిని తన మంత్రివర్గంలోకి తీసుకున్నారు. కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ



నడ్డా, హర్యానా సీఎం ఎల్‌ఎల్ ఖట్టార్, హిమాచల్ ప్రదేశ్ సీఎం జైరామ్ ఠాకూర్, ఆసోం సీఎం హిమాంత బిస్వా శర్మ, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, గుజరాత్ సీఎం భూ పేంద్ర పటేల్, మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ తదితరులు హాజరయ్యారు. మంత్రులుగా కేబినేట్ ర్యాంకులో కేశవ్ ప్రసాద్ మౌర్య (ఉప ముఖ్యమంత్రి), బ్రజేష్ పాఠక్ (ఉప ముఖ్యమంత్రి), సూర్య ప్రతాప్ షాహి, సురేష్ కుమార్ ఖన్నా, స్వతంత్ర దేవ్ సింగ్, బేబీ రాణి మౌర్య, లక్ష్మీనారాయణ చౌదరి, జయవీర్ సింగ్, ధర్మపాల్ సింగ్, నంద్ గోపాల్ గుప్తా, భూపేంద్ర సింగ్ చౌదరి, అనిల్ రాజ్‌భర్, జితిన్ ప్రసాద, రాకేష్ సచన్, అరవింద్ కుమార్ శర్మ, యోగేంద్ర ఉపాధ్యాయ్, ఆశిష్ పటేల్, సంజయ్ నిషద్ ప్రమాణం చేశారు. ఇక .సహాయ మంత్రులు (ఇండిపెండెట్ చార్జి)నితిన్ అగర్వాల్, కపిల్ దేవ్ అగర్వాల్, రాజేంద్ర జైశ్వాల్, సందీప్ సింగ్, గులాబ్ దేవి, గిరీష్ చంద్ర యాదవ్, ధర్మవీర్ ప్రజాపతి, అసిం అరుణ్, జేపీఎస్ రాథోడ్, దయాశంకర్ సింగ్, నరేంద్ర కష్యప్, దినేష్ ప్రతాప్ సింగ్, అరుణ్ కుమార్ సక్సేనా, దయాశంకర్ మిశ్రా దయాళు.సహాయ మంత్రులుమయాంకేశ్వర్ సింగ్, దినేష్ ఖటీక్, సంజీవ్ గాండ్, బల్దేవ్ సింగ్ ఒలేఖ్, అజిత్ పాల్, జశ్వంత్ సైని, రాంకేష్ నిషద్, మనోహర్ లాల్ మన్ను కోరి, సంజయ్ గాంగ్వార్, బ్రిజేష్ సింగ్, కేపీ సింగ్, సురేష్ రహి, సోమేందర్ తోమర్, అనూప్ ప్రధాన్ వాల్మీకి, ప్రతిభా శుక్లా, రాకేష్ రాథోర్ గురు, రజనీ శర్మ, సతీష్ శర్మ, డానిష్ అజాద్ అన్సారీ, విజయ్ లక్ష్మి గౌతమ్ ప్రమాణం చేశారు.

# కొనసాగుతున్న మహాకుంభ సంప్రోక్షణ

28న యాదాద్రికి రానున్న సీఎం కేసీఆర్

యాదాద్రి,మార్చి25: యాదాద్రి ఆలయ పునఃప్రారంభ వేడుకల్లో భాగంగా చేపట్టిన పంచకుండాత్మక యజ్ఞం, మహాకుంభ సంప్రోక్షణ కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఐదవ రోజైన శుక్రవారం ప్రధానాలయంలో శ్రీ లక్ష్మి నృసింహ స్వామివార్లకు పూజలతో పాటు



బాలాలయంలో రుత్వికబృందం పంచకుండాత్మక యాగం నిర్వహించారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి కేసీఆర్ ఈనెల 28న యాదాద్రి వెళ్లనున్నారు. ఆలయ ఉద్ఘాటన, మహాకుంభ సంప్రోక్షణ వైదిక పర్వాల్లో ఆయన పాల్గొంటారని సమాచారం. 28న ప్రధానాలయంలో మహాకుంభ సంప్రోక్షణ మహోత్సవాన్ని నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీన్ని పురస్కరించుకుని బాలాలయంలో వేద పండితులు ఐదు రోజులుగా పంచకుండాత్మక సుదర్శన యజ్ఞం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సీఎం యాదాద్రిలో అడుగుపెట్టినప్పటి నుంచి కొండపైకి వెళ్లి దర్శనం చేసుకొని తిరిగొచ్చే వరకు పోలీసు అధికారులు భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.

# మరోమారు పెరిగిన పెట్రో ధరలు

మొదటిపేజీ తరువాయి..

పార్లమెంట్‌లో పురి ఇచ్చిన వివరణపై సోషల్ మిడియాలో నెటిజన్లు పెద్దయెత్తున మండిపడుతున్నారు. ఎన్నికల్లో లబ్ధి పొందడానికే కేంద్రం కావాలనే పెట్రో రేట్లను ఇంతకాలం స్థిరంగా కొనసాగించిందని, ఎన్నికలు ముగియగానే మళ్లీ బాదుడు మొదలుపెట్టిందని విమర్శిస్తున్నారు. కేంద్రమంత్రి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తుతున్నారు.

# నవోదయ విద్యాలయాల ఏర్పాటులో వివక్ష

మొదటిపేజీ తరువాయి..

రాజ్యసభలో టీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకులు కే. కేశవరావు, లోకసభలో టీఆర్ఎస్ పక్ష నేత నామా నాగేశ్వరరావు వాయిదా తీర్మానం ఇచ్చారు. అయితే ఈ వాయిదా తీర్మానాలను ఉభయ సభలు తిరస్కరించాయి. ఈ నేపథ్యంలో టీఆర్ఎస్ ఎంపీలు



సభ నుంచి వాకౌట్ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ నామా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ.. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని పార్లమెంట్ వేదికగా పలుమార్లు చెప్పినప్పటికీ, కేంద్రం పెడచెవిన పెడుతుందని మండిపడ్డారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ధాన్యం కొనుగోళ్లు, ఎస్టీ రిజర్వేషన్లు, నిరుద్యోగం, నవోదయ విద్యాలయాల ఏర్పాటు వంటి అంశాలను లేవనెత్తామని తెలిపారు. శుక్రవారం నవోదయ విద్యాలయాల అంశంపై రాజ్యసభ, లోక్ సభల్లో వాయిదా తీర్మానం ఇచ్చాము. వాయిదా తీర్మానం పై చర్చించాలి.. తెలంగాణకు అన్యాయ జరుగుతుందిని చెప్పాము. కానీ కేంద్రం పట్టించుకోలేదు. రాష్ట్ర సమస్యలపై మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడం లేదని ఉభయ సభల నుంచి వాకౌట్ చేశామని ఎంపీ తెలిపారు. జిల్లాకొక నవోదయ విద్యాలయం ఇవ్వాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని ఎంపీ నామా నాగేశ్వర్ రావు గుర్తు చేశారు. ప్రస్తుతం 9 నవోదయ విద్యాలయాలు మాత్రమే ఇచ్చారు.. ఇంకా 23 ఇవ్వాల్సి ఉంది. 8 ఏండ్ల నుంచి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ఈ అంశాన్ని పార్లమెంట్ లో లేవనెత్తాము. ప్రధానికి సీఎం కేసీఆర్ లేఖ రాశారు.. కలిసి విజ్ఞప్తి చేసినప్పటికీ కేంద్రం నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. 33 జిల్లాలకు 33 నవోదయ విద్యాలయాలు ఇవ్వాల్సిందేనని ఎంపీ స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా 7 ఐఐఎం లు.. 4 ఎంఐటీలు.. 16 ఐఐటీలు, 157 మెడికల్ కాలేజీలు ఇచ్చారు.. ఇందులో తెలంగాణకు ఒక్కటి ఇవ్వలేదని గుర్తు చేశారు. దీన్ని బట్టి చూస్తే తెలంగాణ పట్ల కేంద్రం ఎంత నిర్లక్ష్యంగా ఉందో తెలుస్తుందన్నారు. మా కంటే చిన్న రాష్ట్రాలైన అసోంలో 27, గుజరాత్‌లో 31, హర్యానాలో 21, హిమాచల్ ప్రదేశ్‌లో 17, మణిపూర్‌లో 11, త్రిపురలో 7 నవోదయ విద్యాలయాలు ఉన్నాయని నామా నాగేశ్వర్ రావు గుర్తు చేశారు. ఇదిలావుంటే పార్లమెంట్ నుంచి వాకౌట్ చేసిన ఎంపిలు గగాంధీ విగ్రహం ముందు ధర్నా చేపట్టారు. పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం ఎదుట టీఆర్ఎస్ ఎంపీలు నిరసన కార్యక్రమం చేపట్టారు. తెలంగాణలోని అన్ని జిల్లాలకు నవోదయ విద్యాలయాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు న్యాయం చేయాలని కేంద్రాన్ని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎంపీలు నామా నాగేశ్వర్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, నేతకాని వెంకటేశ్, రాములు, పసునూరి దయాకర్, మన్నె శ్రీనివాస్ రెడ్డి, బీబీ పాటిల్ పాల్గొన్నారు. నవోదయ విద్యాలయాల ఏర్పాటుపై ఉభయ సభల్లో టీఆర్ఎస్ ఎంపీలు వాయిదా తీర్మానం ఇచ్చినపట్టికీ చర్చకు తిరస్కరించడంతో వాకౌట్ చేశారు.

# నేటినుంచే ఐపిఎల్ సందడి

మొదటిపేజీ తరువాయి..

వచ్చాయి. క్విక్ రెస్పాన్స్ బాంబ్ స్క్వాడ్ టీం ఇచ్చిన హెచ్చరికలతో మహారాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. కొందరు ఉగ్రవాదులు మారువేశంలో మ్యాచ్‌లు జరగనున్న స్టేడియాల వద్ద రెక్కీ నిర్వహించినట్లు తెలుస్తోంది. దీంతో స్టేడియాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేయాలని మహారాష్ట్ర ప్రభుత్వ నిర్ణయించింది. మరోవైపు, ఐపీఎల్ 2022కి ఉగ్రవాద ముప్పు పొంచి ఉన్నట్టు ఇంటెలిజెన్స్ ఇన్‌పుట్‌లు లేవని ముంబై పోలీసులు తెలిపారు.. మార్చి 26 నుంచి నగరంలో జరగనున్న ఐపిఎల్--2022 క్రికెట్ మ్యాచ్‌లకు ఉగ్రవాద బెదిరింపులు ఉన్నట్లు.. ఎలాంటి ఇంటెలిజెన్స్ ఇన్‌పుట్‌లు లేదా సమాచారం అందలేదని ముంబై పోలీసులు వెల్లడించారు. మ్యాచ్‌లు జరిగే ప్రదేశాలు లేదా ఆటగాళ్లు బస చేసే హోటళ్లలో టెర్రర్ గ్రూపులు రెక్కీ నిర్వహించి, టోర్నమెంట్‌కు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని కొన్ని మీడియా విభాగాలలో వచ్చిన వార్తలను డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సంజయ్ లట్కర్ ఖండించారు. హోటల్ ట్రైడెంట్, వాంఖడే స్టేడియం రెండు ప్రదేశాల మధ్య సుమారు 1.5 కి.మీ మార్గంలో తగిన భద్రతా ఏర్పాట్లు చేశామని వెల్లడించారు..

# చలాన్ల క్లియరెన్స్‌తో 190కోట్ల ఆదాయం

మొదటిపేజీ తరువాయి..

అన్న మీడియా ప్రశ్నకు సమాధానంగా అలాంటి ఆలోచన లేదని స్పష్టం చేశారు. ఏప్రిల్ నుంచి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చార్జిషీట్లు వేస్తామని సీపీ రంగనాథ్ తెలిపారు. 4 రోజులో డిస్కౌంట్ ఆఫర్‌కు భారీ స్పందన వచ్చిందన్న ఆయన.. మూడు కమిషనరేట్ల పరిధిలో అనూహ్య స్పందన వచ్చింది.650 కోట్లకు పైగా విలువైన చలాన్స్ క్లియర్ అయ్యాయి. ఇందులో రాయితీ పొగ రూ.190 కోట్లు ఖజానాకు వచ్చి చేరాయన్నారు.. ఇక, కోటి ఎనబై ఐదు లక్షల చాలన్లు క్లియర్ అయ్యాయని.. రోజుకు ఏడు నుండి పది లక్షల చలాన్లు క్లియర్ అవుతున్నాయని.. మార్చి 31వ తేదీ వరకు అవకాశం ఉంటుందని.. సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. మళ్లీ తేదీని పొడిగించే ఆలోచన లేదని స్పష్టం చేసిన ఆయన.. టా÷-గ్గ్ఞ÷ట్ పెట్టుకుని చలాన్ల వసూలు చేయాలన్న ఆలోచన లేదన్నారు.. 15 వందల కోట్ల విలువ చేసే చలాన్ల పెండింగ్ ఉన్నాయి.. 60 నుండి 70 శాతం క్లియర్ అవుతాయని ఆశిస్తున్నామని తెలిపారు.

# గుజరాత్ ఎన్నికలపై పికె నజర్

కాంగ్రెస్ పక్షాన పనిచేసేందుకు అంగీకారం

ద

న్యూఢిల్లీ,మార్చి25: 'మిషన్ ఇన్ గుజరాత్'పై కాంగ్రెస్ దృష్టిసారించింది. ఈ ఏడాది చివరలో గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం కోసం ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిషోర్ రంగం దిగినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ప్రశాంత్ కిషోర్ కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీని కలిసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. కొంతమంది గుజరాత్ కాంగ్రెస్ నేతలు కూడా ప్రశాంత్ కిషోర్‌ను తీసుకోవడానికి ఆసిక్తగా చూపుతున్నట్లు సమాచారం. తుది అభిప్రాయం మాత్రం రాహుల్ గాంధీదేనని ఆ వర్గాలు తెలిపాయి. అయితే ప్రశాంత్ కిషోర్ సన్నిహితులు ఈ వార్తలను తిరస్కరించారు. గతేడాది ఆయన కాంగ్రెస్‌లో చేరాలనుకున్నారని, అయితే పలు కారణాలతో భాగస్వామ్యం కుదరలేదని అన్నారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. పంజాబ్‌లోనూ వెనకబడిపోవడంతో కాంగ్రెస్‌కి పెద్ద ఎదురుదెబ్బ తగిలిన్లైంది.

# హైదరాబాద్‌తో కలసి పనిచేయనున్న బోస్టన్

మొదటిపేజీ తరువాయి..

అవగాహన కోసం చేపట్టే కార్యక్రమాల వలన భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని మంత్రి కేటీఆర్ అభిప్రాయపడ్డారు. బయో లైఫ్ సైన్సెస్ రంగాలకు ప్రాధాన్యం పెరుగుతున్న నేపత్యంలో హైదరాబాద్‌లో ఉన్న అవకాశాలను వివరించారు. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కోరారు. తెలంగాణలో కూడా ప్రయోగాత్మకంగా రెండు జిల్లాల్లో హెల్త్ రికార్డ్‌లను డిజిటలైజేషన్ చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతమున్న లైఫ్‌సైన్సెస్ రంగంలోని సైంటిస్టులతోపాటు ఐటీ, టెక్ రంగాల డాటా సైంటిస్టుల చేస్తున్న ఉమ్మడి కృషితో రానున్న రోజుల్లో అద్భుతమైన ఆవిష్కరణలు వచ్చే అవకాశం ఉ ందన్నారు. వివిధ రంగాలకు ఇస్తున్న ప్రాధాన్యత వలన రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని, పెట్టుబడుల గమ్యస్థానంగా మారిందని కేటీఆర్ అన్నారు.

# విద్యుత్ ఛార్జీలపై బీజేపీ నిరసనలు

రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు.. దిష్టిబొమ్మల దహనం

హైదరాబాద్,మార్చి25: విద్యుత్ ఛార్జీల పెంపునకు వ్యతిరేకంగా బీజేపీ ధర్నాలకు దిగింది. జిల్లాల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. టీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని నేతలు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో బీజేపీ సీనియర్ నేత చింతల, సిటీ బీజేపీ నాయకులు, పార్టీ శ్రేణులు ధర్నాలో పాల్గొన్నారు. కాగా బీజేపీ నేతల ధర్నాను పోలీసులు అడ్డుకోవడంతో పోలీసులు, బీజేపీ శ్రేణుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. బీజేపీ నిరసనల్లో జీడిమెట్ల ఎస్ఐ అడ్డుకున్నారు. కుత్బుల్లాపూర్ చౌరస్తాలో కరెంట్ చార్జీలకు వ్యతిరేకంగా బీజేపీ నేతలు, కార్యకర్తలు నిరసన చేపట్టారు. బీజేపీ నాయకులు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తుండగా.. జీడిమెట్ల ఎస్ఐ ఆంజనేయులు వచ్చి కాలితో దిష్టిబొమ్మను తన్నారు. అక్కడే ఉన్న బీజేపీ కార్యకర్తలపై మంటలు పడ్డాయి. దీంతో పోలీసులకు బీజేపీ నాయకులకు తీవ్ర వాగ్వాదం జరిగింది. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న తమపై పోలీసులు దౌర్జన్యం చేయడం ఏంటని ప్రశ్నించారుబీజేపీ నేతలు. ఎస్ఐ ఆంజనేయులును వెంటనే సస్పెండ్ చేయాలని కుత్బుల్లాపూర్ సిగ్నల్ వద్ద బీజేపీ నాయకులు ధర్నా చేపట్టారు. అనంతరం ర్యాలీ చేపట్టారు. రాజన్న సిరిసిల్లా జిల్లా కేంద్రంలోని చేనేత విగ్రహం నుండి సెస్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నిరసన తెలిపారు బీజేపీ కార్యకర్తలు. నల్గొండలో బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడికి యత్నించిన బీజేపీ శ్రేణులను అడ్డుకున్నారు పోలీసులు. దీంతో పోలీసులకు బీజేపీ శ్రేణులకు మధ్య తోపులాట జరిగింది. తోపులాటలో బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు కొండేటి సరిత చేతికి గాయాలయ్యాయి. సిద్దిపేట జిల్లాలో కరెంట్ చార్జీల పెంపు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి



తీసకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోనీ విద్యుత్ భవన్ ను ముట్టడించిన బీజేపీ నాయకులు.

# ఇరానీ చాయ్ ఇక మరింత ఖరీదు

ఏకంగా ఐదు రూపాయలు పెంపు

హైదరాబాద్,మార్చి25: జంట నగరాల్లో ఇరానీ చాయ్ మరింత ప్రియం కానుంది. ఒక కప్పు ఛాయ్‌పై ఏకంగా రూ. 5 పెంచుతున్నట్లు హోటల్ యాజమాన్యాలు నిర్ణయం తీసుకున్నాయి. దీంతో ఇరానీ చాయ్ రూ. 15 నుంచి రూ. 20కు చేరుకుంది. పెరిగిన ధరలు శుక్రవారం నుంచి అమలులోకి వచ్చాయి. నిజానికి ఇరానీ హోటల్‌కు వెళ్లి చాయ్తాగుతూ ఎంతసేపయినా కబుర్లుచెప్పుకునే వారికి ఇది ఓ రకంగా భారమే. అలాగే ఈ చాయ్ రుచిచూసిన వారు మళ్లీ వదలరు. అయినా గిరాకీ తగ్గదన్న ధీమాలో కేఫ్ నిర్వాహకులు ఉన్నారు. పెట్రో ధరల ప్రభావం అన్ని రంగాలపై పడింది. ఇప్పటికే ఎఫ్‌ఎంసీజీ కంపెనీలు ప్యాకేజ్డ్ వస్తువులను భారీగా పెంచాయి. ఇక ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను అధిగమించడానికి మరోమారు 10-15 శాతం వరకు ధరలను పెంచేందుకు ఎఫ్‌ఎంసీజీ కంపెనీలు సిద్ధమైన్నాయి. ఇరానీ టీ పొడి ధర కిలో రూ.300నుంచి రూ.500కు చేరుకొంది. పాలు లీటరుకు రూ.100కు చేరింది. ఇక కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ. 1,800కు చేరుకునే అవకాశం ఉంది. హోటళ్లలో ఇతరత్రా ఖర్చులు పెరిగిన నేపథ్యంలో ఇరానీ ఛాయ్ ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. కరోనా రాకతో హోటళ్ల నిర్వహణ మరింత కష్టంగా మారింది. హోటళ్ల బిజినెస్ పూర్తిగా దెబ్బతింది. ఇక లాక్ డౌన్ అనంతరం అసలు వ్యాపారం సాగడం లేదని



యజమానులు పేర్కొన్నారు. కరోనా తర్వాత నిర్వహణ ఖర్చులు పెరిగిపోవడంతో.. పాత ధరకు విక్రయించడం సాధ్యం కాదని హోటళ్ల నిర్వాహకులు చెబుతున్నారు. భారీ నష్టాల నేపథ్యంలో ధరల పెంపు అనివార్యమైందని హోటల్ యాజమానులు తెలిపారు. కరోనాకు ముందు ఒక కప్పు ఇరానీ చాయ్ ధర రూ.10 ఉండేది ఇప్పుడు ఏకంగా..రూ.20కు చేరింది.



# పెట్రో గ్యాస్ ధరలు తగ్గించాలని ఆటోకు తాడు కట్టి నిరసన

**మానకొండూర్ మార్చి 25 (ప్రజామంటలు):** మనకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ మరియు గ్యాస్ ధరలు తగ్గించాలని సామాన్యులకు పడే భారం నుండి కాపాడాలని ప్రధాన రహదారి వద్ద ఆటోకు తాడు కట్టి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోయిని అశోక్, తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు పిట్టల సమ్మయ్య, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ మండలంలో రసమయి విస్తృత పర్యటన

**మానకొండూర్ మార్చి 25 (ప్రజామంటలు):** తిమ్మాపూర్ మండలం లోని పోలంపల్లి మరియు మల్లాపూర్ గ్రామాలలో రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మెన్ మరియు మానకొండూర్ శాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్ విస్తృతంగా



పర్యటించి, పోలంపల్లిలో కురుమ సంఘం కమ్యూనిటీ హాల్ ప్రారంభించి, ముదిరాజ్ సంఘం కమ్యూనిటీ హాలు భూమి పూజ చేసారు. అనంతరం పెద్దమ్మ తల్లి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లాపూర్ గ్రామంలో వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సంధర్భంగా ఆయా గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి జాతరకు హాజరైన డా. కవ్వంపల్లి

**తిమ్మాపూర్ మార్చి25 (ప్రజామంటలు):** మానకొండూర్ నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం పొలంపల్లి గ్రామంలో జరుగుతున్న శ్రీ పెద్దమ్మ తల్లి జాతరకు హాజరై అమ్మ వారిని దర్శించుకున్న కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు



డా.కవ్వంపల్లి సత్యనారాయణ. దర్శనం అనంతరం జాతరకు వచ్చే భక్తుల కోసం పొలంపల్లి ఎంపీటీసీ బండారి రమేష్ ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

# రోడ్లు వేసిన కాంట్రాక్టర్లు

## మట్టి పోయడం మరిచిపోయారు!



**తిమ్మాపూర్ మార్చి25 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం హైదరాబాద్ కరీంనగర్ రాజీవ్ రహదారి నుస్తులపూర్ గ్రామం ఎక్స్ రోడ్ నుండి ఇటు పర్లపల్లి అటు పొలంపల్లి గ్రామం వరకు రోడ్డు నిర్మాణ పనులు నామమాత్రంగా చేపట్టారు. రోడ్డు పక్కన ఉన్న కాల్వలు నిర్మించడం కనుమరుగైపోయాయి. రోడ్ల అంచుల్లో, రోడ్డు పక్కన వుండే లోతట్టు ప్రాంతాల్లో మట్టి పోయడం మరిచిపోయారు. నుస్తులపూర్ నుండి పొలంపల్లి, మక్తపల్లె, నల్లగొండ, పర్లపెల్లి గ్రామాలకు వెళ్లే వాహనదారులు, వ్యవసాయదారులు రోడ్డు అంచుల వద్ద ప్రమాద స్థితిలో రాకపోకలు కోనసాగిస్తున్నారు. నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యంగా రోడ్డు నిర్మాణాలు చేపడుతున్న కాంట్రాక్టర్ల పై ఎక్కడ రోడ్డు పక్కన మట్టి పరిచిన దాఖలాలు లేవని వాహనదారులు మండిపడుతున్నారు. వెంటనే రోడ్డుకు ఇరువైపులా మట్టి వేసి ప్రమాదాలు జరగకుండా చేయాలన్నారు.



తిమ్మాపూర్ మండలం అల్గునూర్ లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ మరియు దోబీ ఘాట్ ల నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన మానకొండూర్ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్, వారితో పాల్గొన్న కరీంనగర్ సుడా ఛైర్మెన్ జీ.వి. రామకృష్ణారావు, మున్సిపల్ కమీషనర్ ఇస్లావత్, తదితరులు



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల ఆదర్శ పాఠశాలకు ప్రింటర్ జిరాక్స్ మిషన్ ను విరాళంగా పాఠశాల ప్రిన్సిపల్ ఈరవెని రాజ్ కుమార్‌కు అందజేసిన ఎస్ఎంసి చైర్మన్, రెవెళ్ళ హనుమాండ్లు. కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎంసి వైస్ చైర్మన్ దేవిశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ నగేష్, ఉపాధ్యాయులు ఎస్ఎంసి సభ్యులు

# కొలువుల పోటీలో కళ్ళు తేలవేస్తున్న తెలుగు పిల్లలు

నేస్తం!

18-3-22 న ఒక వార్త వచ్చింది. జోడింపును చూడండి. దాని సారాంశం: సివిల్స్ పోటీలకు దేశవ్యాప్తంగా 1,823 మందిని పిలిస్తే అందులో తెలుగు రాష్ట్రాల పిల్లలు 60 మంది. జనాభా లెక్కన 124 మంది ఉండాలి. మన రెండు రాష్ట్రాల జనాభా అంత మందే ఉండే బీహార్ నుంచి 400 మంది దాకా ఉంటారు. ఈ దారుణ పరిస్థితికి కారణాలు ఏమిటి?




మన పిల్లలు తల్లి నుడిలో చదవరు. బీహార్ వారు హిందీలో పరీక్షలు రాస్తారు. పెరనుడిలో రాసే వారు తల్లి నుడిలో రాసే వారి ముందు ఓడిపోతారు. మన ప్రభుత్వాలు మన పిల్లలకు చిన్నప్పటి నుంచే "మీరు ఆంగ్ల మాధ్యమంలోనే చదవండి. అమేరిక వెళ్లి జీతాలు చేయండి." అని చెప్పుతున్నాయి. అమేరిక లోనే మనుష్యులు ఉంటారుబీ ఇక్కడి వారు పందులు అని దాని సారాంశం. అందువల్ల తెలుగు పిల్లలు ఈ దేశానికి సేవ చేయకూడదు అని అనుకునే సమాజద్రోహులుగా మారిపోయారు.

"మన ప్రభుత్వాలు తెలుగును చంపటానికి కంకణాలు కట్టుకున్నాయి."

"రాష్ట్రంలో సమర్థవంతమైన పాలన వద్దు అనుకుంటున్నాయి. అందుకనే క్లాస్ 1 ఉద్యోగాలకు (ఆర్.డి.ఓ, డి.ఎస్.పి, సి.టి.ఓ లాంటివి) పరీక్షలే పెట్టటం లేదు. కేంద్రం ప్రతి ఏడు తప్పకుండ తన పరీక్షలను పెట్టుతున్నది. మన మంత్రులు, ఎం.ఎల్.ఏ లు, ఎం.పి.లు కేంద్రాన్ని తమ పరీక్షలను తెలుగు మాధ్యమంలోనే పెట్టాలి అని అడుగుతున్నారు. కాని తెలుగు మాధ్యమం ఎత్తివేసిన ఈ జాతి ద్రోహులకు అలా అడిగే హక్కు ఎక్కడిది?" అని నా నేస్తం అంటే నేను తిరుగు ఇవ్వలేకపోయాను.

ఇంతకూ మన పిల్లలు కూడ తెలుగులో పరీక్షలు రాస్తే ఎలా ఉంటుంది అని ఆలోచన వచ్చింది. వెంబడే 40 ఏండ్ల నుంచి పిల్లల పరీక్షలను పరిశీలిస్తున్న తిరుమలకుమార్ ఐఆర్ఎస్ గుర్తుకు వచ్చారు. ఈ విషయమై 4వ శనివారం (26-3-22) మాపులు ఏడు గంటలకు తెలుగు సంఘాల ఉమ్మడి వేదిక నిర్వహించే రచ్చబండలో పాల్గొని "పోటీ పరీక్షలలో తెలుగుతో గెలవటం ఎలా?" అనే అంశంపై మాట్లాడటానికి వారు ముందుకు వస్తారు.

పాల్గొనటానికి జి మెయిల్ ఖాతాను తెరిచి ఉంచుకొని ఎప్పటి లాగే ఈ క్రింది మీటను నొక్కండి:

https://meet.google.com/ste-jdoz-xbs

తెలుగు నుడి ఊడిగంలో మీ అనుగరి (అభిమాని), పారుపల్లి కోదండ రామయ్య, ఊరట మించు వంచ మరవరి. 9505298565 telugukootami.org

తెలుగును బతికించుకోవాలంటే తెలుగు భాషా ప్రాధికార సంస్థ ఏర్పాటు తో పాటు 1. ప్రతి కొలువుకు తెలుగులోనే పరీక్ష పెట్టాలనీ 2. ప్రతి బడి/కళాశాలలో తెలుగును ఒక తప్పనిసరి మందల [విషయం] గా నేర్పాలని 3. ఇతర రాష్ట్రాల్లో/దేశాల్లో ఉన్న తెలుగు వారికి తెలుగు చదివే వీలు మనం కలిగించాలని 4. అన్ని రాష్ట్రాల్లోనూ చనిపోతున్న తెలుగు మాటలను సేకరించి బతికించుకోవాలని, వాడాలని మనం జరుపుతున్న ఎసపు [ఉద్యమం]లో మీరు చురుకుగా పాల్గొనాలని విన్నపం.

# వంటింట్లో గ్యాస్ మంటలు

### బయటి కోస్తే పెట్రోల్, డీజిల్ ధరల దడదడ

### టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య

**జనగామ మార్చి 25 (ప్రజామంటలు):** వంటింట్లో గ్యాస్ మంటలు మండుతున్నాయని, బయటి కోస్తే పెట్రోల్ డీజిల్ ధరలు దడదడ లాడిస్తున్నాయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలు మోయలేని భారాన్ని మోపుతున్నారని టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య అన్నారు. జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో బీజేపీ, టిఆర్ఎస్ ప్రభుత్వాల ఆగడాలు అధికం అవుతాయని అన్నారు. ధరలు పెంచుతూ సామాన్యులను రోడ్డున పడేస్తుందని అన్నారు. ఎక్కడ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తదో అనే భయంతో బీహార్ నుండి రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ని పిలిపించుకుని, ప్రజలపై వరాల జల్లులు కురిపిస్తూ మళ్ళీ అధికారంలోకి రావాలని సీఎం కేసీఆర్ ఆరటపడుతున్నారని అన్నారు. రాబోవు రోజుల్లో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని, ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిలా ఇష్ట పడాలని అన్నారు. సోనియమ్మ చేసిన మహాత్మాగాంధీ జాతీయ గాంధీ ఉపాధి హామీ పథకం కరోన కాలంలో పేదలకు అన్నం పెట్టిందని, ఉపాధి హామీ చట్టం ద్వారానే గ్రామాల్లో వైకుంఠ దామం, సీసీ రోడ్లు, రైతు భవనాలు నిర్మితమయ్యాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఫీనిక్స్ పాక్షిలాంటిదని పడినట్లే అనిపిస్తుంది కానీ పడిపోదని, కాంగ్రెస్ పార్టీ రాబోవు రోజుల్లో అధికారంలోకి వస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ డిజిటల్ సభ్యత్వంతో యువకులు చాలా మంది వెలుగులోకి వచ్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు ఆరోగ్య శ్రీ, 104, 108, ఎమర్జెన్సీ సేవలు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరా జల ప్రభ, ఫీజ్- రీయింబర్సుమెంట్, సాగునీటి ప్రాజెక్టులు, రైతు రుణమాఫీ, పంట రుణాలు, సబ్సిడీ రుణాలు, ఎస్.సి., ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం నిధులు, మోడల్ స్కూళ్లు, సబ్సిడీ రుణాలు ఇలా ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని ప్రతి గడపకు తెలియ జేస్తూ ఓటు బ్యాంకును నిలబెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చేలా కృషి చేయాలని కార్యకర్తను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం 74 లక్ష పింఛన్లు ఇచ్చింది కానీ గత 4 సంవత్సరం నుంచి టిఆర్ ఎస్ ప్రభుత్యం ఎవరికైనా కొత్త పెన్షన్లు ఇచ్చిందా ఎందుకు దొంగ ప్రకటన చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ డిజిటల్ సభ్యత్వాల నమోదు ఇంఛార్జ్ కోట్ల శ్రీనివాస్, మాజీ టీపీసీసీ అధికార ప్రతినిధి ధర్మ సంతోష్ రెడ్డి, జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్ పల్లి లింగాజి, జనగామ జిల్లా మహిళ



కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, జిల్లా నాయకులు ఉడత రవి, జనగామ పట్టణ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, జనగామ మండల అధ్యక్షుడు కొన్నే మహేందర్ రెడ్డి, బచ్చనపేట మండల అధ్యక్షుడు వంచ వెంకటేష్ రెడ్డి, చేర్యాల మండల అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, కొమురవేల్లి మండల అధ్యక్షుడు గురువయ గౌడ్, చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగమల్ల శ్రీనివాస్, కిసాన్ సెల్ రాష్ట్ర ఆర్గనేజర్ నిడికొండ శ్రీనివాస్, పిఎసిఎస్ వడ్లకొండ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, ఎన్.ఎస్.యు.ఐ. రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చందన రెడ్డి, జనగామ జిల్లా నాయకులు బడికె కృష్ణ స్వామి, పట్టూరి శ్రీనివాస్, కట్ట కృష్ణ, రంగు రవి, ఎన్.ఎస్.యు.ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు జక్కుల వేణుమాధవ్, జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కల్యాణి, జనగామ మున్సిపల్ కౌన్సిలర్ రామగాళ్ల అరుణ విజయ్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అన్వర్, జనగామ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యట క్రాంతి జనగామ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల మాజీద్, లోకుంట్ల ప్రవీణ్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, ఒబిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కర్రె రాజశేఖర్, సిద్దెంకి గ్రామ సర్పంచ్ నిర్మల సుంకరి శ్రీనివాస్ రెడ్డి, చౌడారం శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ ఆకుల లక్ష్మయ్య, బండారు, శ్రీనివాస్ వేముల మల్లేశ్, మాజిద్ మీర్జా, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ లు నాంపెల్లి అశోక్,ఫయాజ్, జనగామ మండలసోషల్ మీడియా కన్వీనర్ యసారపు పరుశురాములు, బుర్రె కరుణాకర్, మరిగడి గ్రామ అధ్యక్షుడు వట్నాల రామకృష్ణ, మరిగడి ఉపసర్పంచ్ కురాకుల నాగరాజు, సౌడ మహేష్, చింతకింది నరేష్, కందుల రాజు, అజం రఘునాథ్ పల్లి మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు కడారి చిన్న నగేష్, పిట్టల రాజు, తాండ్ర విజయ్, పులిగిల్లా శివ యాదవ్, కొండ శ్రీనివాస్, పిట్టల జయరాజ్, కొండ కిరణ్, బెజడి హరీష్, కసాని విజయ్ పాల్గొన్నారు.

### విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు : ఎస్ఎఫ్ఐ

**కరీంనగర్ మార్చి 25 (ప్రజామంటలు):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా 16 వ మహాసభలు కామ్రేడ్ రాజేంద్రన్ నగర్ కోతిరంపూర్ లో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి తాళ్ళ నాగరాజు



మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్య అందకుండా పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్ర పన్నుతోంది దానిలో భాగంగానే రోజురోజుకు కార్పొరేటీకరణ ప్రైవేటీకరణ పెరిగిపోతుంది. విద్యారంగానికి కొఠారి కమిషన్ ప్రకారం 30 శాతం నిధులు కేటాయించాల్సిన అవసరం ఉన్నదని చెప్పిన కనీసం బడ్జెట్ కేటాయించకపోవడం సిగ్గుచేటు విద్యార్థులకు దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ ఫెలోషిప్లు విడుదల చేయకపోవడం వలన పీహెచ్డీ స్కాలర్ విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఉన్నది అని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్నది రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను పూర్తిగా భర్తీ చేయాలి మరియు గురుకులాలు సంక్షేమ హాస్టల్ లో అద్దె భవనాల్లో పేద విద్యార్థులు చదువుకుంటున్నారు. ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటాలు చేస్తుంది హాస్టళ్లకు సొంత భవనం నిర్మించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలి, అదేవిధంగా రాష్ట్రంలో యూనివర్సిటీలకు ప్రగతి బడ్జెట్ శాతవాహన యూనివర్సిటీ కి 100 కోట్లు కేటాయించాలని జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలు అధిక బడ్జెట్ కేటాయించడం పోవడం వల్ల పూర్తిగా విద్య నిర్వీర్యం చేస్తున్న పరిస్థితి కనిపిస్తున్నది. విద్య ప్రైవేటీకరణ వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మా మక్కపెల్లి పూజ, జిల్లా కార్యదర్శి శనిగరపు రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు గజ్జల శ్రీకాంత్, సిరికొండ సాగర్, సహాయ కార్యదర్శి కంపెలి అరవింద్, వినిషా, శ్రీజ, రమ్య, జిల్లా కమిటీ సభ్యులు, రోహిత్, సురేష్, శ్రీకాంత్, రాజు, నరేష్, బాలకిషన్, అభినవ్ పాల్గొన్నారు.

# డీజీల్, పెట్రోల్ ధరలకు నిరసనగా కాంగ్రెస్ ధర్నా

**మేడిపల్లి మార్చి 25 (ప్రజామంటలు):** పొన్నం ప్రభాకర్, ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు శుక్రవారం మేడిపల్లి మండల కేంద్రంలో పెరిగిన డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలకు నిరసనగా కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ తరపున రాస్తారోకో ధర్నా నిర్వహించడం జరిగింది. మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.... సామాన్యుని నడ్డివిరిచే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి కొనసాగుతూ ఉన్నది దీనిని వెంటనే మానుకోవాలి.

పెరిగిన ధరలను వెంటనే తగ్గించాలి. ప్రజలకు ఈ ప్రభుత్వాలు అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజల కోసం ప్రజా సమస్యల పైన అనునిత్యం పోరాడుతుందని హెచ్చరిస్తూ ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.





# గౌడ వృత్తిదారులకు జనగామ జిల్లా ఆస్పత్రిలో మెడికల్ బోర్డు

**జనగామ మార్చి 25 (ప్రజామంటలు):** తాటిచెట్టు మీది నుండి పడి వికలాంగులైన 32 మంది గౌడ వృత్తిదారులకు జనగామ జిల్లా ఆస్పత్రిలో మెడికల్ బోర్డు ఏర్పాటు చేశారు. పాలకుర్తి డివిజన్ నుండి 16 మంది రఘునాథపల్లి నుండి 8, స్టేషన్ ఘన్‌పూర్ నుండి 8 మంది గౌడ్ లు ఈ బోర్డు కు హాజరు అయ్యారు. ఘన్‌పూర్ ఎక్సైజ్ యస్.ఐ నరేశ్, జనగామ యస్.ఐ శ్రీమతి రాధిక హాజరు కాగా ఈ ప్రక్రియ జనగామ జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి. సుగుణాకర్ రాజు ఆధ్వర్యంలో కొనసాగింది. గౌడ సంఘం నాయకులు వంగ రాములు, దూడల యాదగిరి, బాల్నె వెంకట మల్లయ్య, బండమీది వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



జాతీయ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు అచారి చిగురుమామిడి మండలం ముధిమాణిక్యం పొలోజు సంతోష్ కు తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి వద్ద స్వాగతం పలికిన బిజెపి నాయకులు

## "ఎల్లమ్మ కు ఓడుబియ్యం" సమర్పించిన మున్సిపల్ చైర్పర్సన్ డా. బోగ శ్రావణి ప్రవీణ్

**జగిత్యాల మార్చి 25 (ప్రజామంటలు):** గౌడ సంఘం జగిత్యాల ఆద్వర్యంలో ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించు ఎల్లమ్మ బోనాల జాతర కార్యక్రమంలో భాగంగా జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ డా. బోగ శ్రావణి ప్రవీణ్ వారి నివాసంలో ఎల్లమ్మ జోగు నిర్వహిస్తూ రాగా అమ్మవారికి ఓడుబియ్యం సమర్పించిన మున్సిపల్



చైర్పర్సన్ కుటుంబ సభ్యులు. ఈ సందర్భంగా ఎల్లమ్మ దేవతకి మున్సిపల్ చైర్పర్సన్ బోగ శ్రావణి ప్రవీణ్ ఎల్లమ్మ దేవత కి ఓడు బియ్య సమర్పించి అనంతరం జగిత్యాల పట్టణ ప్రజలు ఎల్లవేళలా సుభిక్షంగా ఉండాలని జగిత్యాల పట్టణం అభివృద్ధి ప్రథంలో ముంధుకు సాగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోర్ గంగమల్లు, కప్పల శ్రీకాంత్, నాయకులు వోద్ది రామ్మోహన్, అరుముల్ల పవన్, గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్, కల్లు గీత పారిశ్రామిక సంఘం నాయకులు కొత్తకొండ అంజయ్య గౌడ్, చెట్కూరి రమేశ్, గొల్లపెల్ళి లాలయ్య, దుర్గపు శ్రీనివాస్ గౌడ్, గడ్డం రమేష్ గౌడ్, కొత్తకొండ గంగాధర్, ధీరజ్ గౌడ్, తిరుపతి గౌడ్, బుర్ర శివ, పాకాల శ్రీనివాస్, గోడీసెల రవి, సిద్దార్థ గౌడ్, రమేష్ గౌడ్, పాకాల వేణు, గొల్లపెల్ళి శ్రీధర్, కాసారం నరేందర్, వడ్డేపల్లి కార్తీక్, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్య నూతన కార్యవర్గం

**జనగామ మార్చి 25 (ప్రజామంటలు):** లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్య అధ్యక్షుడు డి.పూర్ణచందర్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం శుక్రవారం జరుగగా 2022-23 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డాక్టర్ ఎ.ఆర్. సుల్తాన్ రాజా,కార్యదర్శిగా పప్పు వెంకటరెడ్డి, కోశాధికారిగా బానోతు రవినాయక్, ఉపాధ్యక్షులు చొల్లెటి రాజరత్న రెడ్డిని ఎన్నుకున్నారు. చార్టర్ ప్రెసిడెంట్



చందుపట్ల రవీందర్ రెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ డాక్టర్ జె.బాలాజీ,గాదర్మ బాలకేశవ రెడ్డి, టి.కరుణాకర్ రెడ్డి, దోర్నాల శ్రీనివాస్, చల్ల శ్రీనివాస్ రెడ్డి, నల్ల యాదగిరి, కిషోర్ కుమార్, డాక్టర్ పి. సత్యం, శ్రీశైలం, బీట్ల నవీన్, జనులత, ఎం.కృష్ణ రావు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ లీకై ఇద్దరికి గాయాలు

**పెగడపల్లి మార్చి 25 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా పెదపెళ్ళి మండలం ఆరవెల్లి గ్రామం లో వేముల నాగరాజు ఇంట్లో సిలిండర్ అయిపోగా, ఇంకొక నిండు సిలిండర్ ను మార్చుతున్న తరుణంలో సిలిండర్ కు లోపల ఉన్న రబ్బర్ వాచర్ సరిగా లేని కారణంగా అది లీకై మంటలు అలుముకొన్నాయి. నాగరాజు తల్లి కమల వంట చేస్తుండగా సిలిండర్ అయిపోవడంతో ఇంట్లో ఉన్న తన కొడుకును సిలిండర్ మార్చుమని చెప్పింది. ఆ క్రమంలో సిలిండర్ లీకై ఇంట్లో వాళ్ళ చుట్టూ మంటలు వ్యాపించగా ఇద్దరికీ చేతులకు, ముఖానికి, ఇతర ప్రదేశాల్లో గాయాలు కాగా వెంటనే వారిని జగిత్యాల జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి చికిత్స చేస్తున్నారు. ప్రమాద విషయాన్ని సంభందిత గ్యాస్ కంపెనీ కి తెలియజేశారు. వారు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అక్కడికి వచ్చిన బంధువులు, వారిని మీరు పెద్ద ప్రమాదం నుండి బయట పడ్డారని, దేవుడు మీకు మేలు చేశాడని, భయపడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు.

# ప్రధాన సమస్యలపై పాలకుల చర్చించాలి !

దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ఇప్పుడు ప్రధానంగా చర్చించాల్సిన అవసరం ఉంది. అనేక విధాలుగా ప్రజలు తీవ్రంగా నష్టపోతున్న కారణంగా..బతకలేక పోతున్న కారణంగా సమస్యలపై చర్చించాలి. ప్రతి అంశంలోనూ కేంద్రం వేరు,రాష్ట్రం వేరు అన్న ధోరణిలో కాకుండా దేశం అంతా ఒక్కటే అన్న తరహాలో విధానాలు ఉండాలి. ధాన్యం కొనుగోలు,పంటల విధానం, జలవిధానాల్లో జాతీయ విధానం అంటూ ఒకటి ఉండాలి. రాష్ట్రానికో తీరు అన్న తీరు మారాలి. పెట్రోల్ ధరలు, జివిస్టీలపైనా చర్చించాలి. ఇలా ధరలు పెంచుకుంటూ పోవడం దారుణంకాక మరోటి కాదు. దేశంలో జలవనరులు విపరీతంగా ఉన్నాయి. పంటలు పండే భూములు ఉన్నాయి.కానీ ఇంకా ఆకలిదప్పులు తప్పడంలేదు. ఈ తరుణంలో ప్రధాని మోడీ పంటలు, జలాలపై జాతీయ విధానం తీసుకుని రావాలి. జివిస్టీతో అనేక రంగాలు కుదేల య్యాయి. లాగే పెట్రో ధరల విధానం ప్రజల నడ్డి విరచేదిగా ఉంది.

విద్యుత్ ఛార్జీల మోత కూడా అలాగే ఉంది. ఈ సమస్యలపై సమగ్రంగా చర్చించాలి. అవసరమైతే పార్లమెంట్ వేదికగా ఈ సమస్యలపై ఎలాంటి సందేహాలకు తావులేని విధంగా సమగ్రంగా చర్చించాలి. తాజాగా పంటల విధానంపై జరుగుతున్న గందర గోళానికి కూడా ముగగింపు పలకాలి. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పంట పండుతుంది. ఆ పంటలను ప్రొక్యూర్ చేసేందుకు సమగ్ర విధానం రావాలి. రైతుల సమస్యలపై అసలు సమగ్రంగా చర్చించాలి. రైతాంగం పట్ల కేంద్రం దుర్మార్గంగా వ్యవహరిస్తున్నదని రైతులు తమ ఆందోళనల సందర్భంగా ఆరోపించారు. ధాన్యం కొనుగోలు బాధ్యత కేంద్రానిదేనని తెలంగాణ ఆరోపిస్తోంది.

ఇంతకాలం ముడిబియ్యం గురించి మాట్లాడిన తెలంగాణ ఇప్పుడు ఏకంగా నేరుగగా వడ్లను కొనాలని అంటోంది. ధాన్యం కొనుగోలు చేసి దాన్ని రా రైస్‌గా మార్చుకొంటారో, బాయిల్డ్ రైస్‌గా మార్చుకొంటారో కేంద్రం ఇష్టమని తెలంగాణ ప్రభుత్వం వాది స్తోంది. పంజాబ్‌లో గోధుమలను పిండిలా మార్చి ఇస్తున్నరా? పత్తిని బేల్స్ చేసి ఇస్తున్నరా? పప్పు పంటలను పప్పు చేసి ఇస్తేనే తీసుకొంటున్నరా? అని ప్రశ్నించడం ద్వారా కొత్త వివాదానికి తెలంగాణ మంత్రులు తెరలేపారు. నిజానికి ఇలా మాట్లాడడం కొంత దుందుడుకు వ్యవహారంగానే చూడాలి. వడ్లకు, గోధుమలకు తేడా తెలియకుండా రాష్ట్రమంత్రులు మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లలో కేంద్రం నిరంకుశ వైఖరి అవలంబిస్తోందని తెలంగాణ ఆరోపిస్తున్నది.

నిజానికి ఏ ఇతరరాష్ట్రాల్లోనూ ఇలాంటి పంచాయితీలు లేవు. పార్లమెంట్ జరుగుతున్నందున ఈ సమస్యలపై చర్చించి ప్రజలకు నిజానిజాలు వెల్లడించాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంది. పంటలే కాకుండా ప్రజలు ఎదర్కొంటున్న అనేక సమస్యలపై చర్చ సాగాలి. దేశంలోని వనరుల వినియోగంపై సమగ్ర చర్చ చేసి విధానాలు రూపొందించాలి. వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవాలి. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్దతలను అవలంబించాలి. దేశ వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్నా నీటిని నిలవ్చేసుకునే ప్రయత్నాలు నేటికీ లేవు. దీంతో ఏటా మంచినీట కకటకటలు తప్పడం లేదు. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశ యాల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు.

ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. అలాగే వర్షాలతో నష్టపోయిన రైతుల కు అండగా నిలిచి వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. వ్యవసాయం పై కూడా జాతీయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు తగ్గించుకుని మన రైతులను ప్రోత్సహించేలా చూసుకోవాలి. కరోనా నేర్పిన గుణపాఠం



మనకు అనుభవం కావాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. ఇకపోతే కరోనా నేపథ్యంలో మనం మన వ్యవసాయాన్ని బలోపేతం చేసుకునే దిశగా ఆలోచనలు చేయాలి. వ్యవసాయ ఉ త్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతులు చేసే విధంగా సన్నద్ధం కావాలి. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలి. వ్యవసాయరంగం పురోగమిస్తే, ధాన్యం దిగుమతులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగ మించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడిముబ్బడిగా పండించడం వల్ల గోదాముల్లో మగ్గి పోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. అదేపనిగా వరి పండించకుం డా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. ఆధునిక వ్యవసాయం దిశగా పురోగమించాలి. కరోనాతో ఇప్పుడు నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉ త్పత్తులు కూడా పెరగ గలవు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. చిన్నాచితక వ్యాపారాలతో తోపుడు బళ్లు నడుపుతున్నారు. వారు తిరిగి వ్యవసాయంలో స్థిరపడేలా చేయాలి. వ్యవసాయ భూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకు నీడ్చలేక, అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్య లకు పాల్పడుతున్నారు. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధించుకుని, దేశీయంగా పండించుకు నేలా వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. కనీసం ఓ పదేళ్ల పాటు వ్యవసాయరంగ ఉత్పత్తులపై దృష్టి సారిస్తే భారతదేశం ఆర్థకంగా మళ్లీ పుంజుకోగలదు. ఇప్పుడు అనేకమంది మళ్లీ వ్యవసాయం వైపు మళ్లుతున్నారు. వారి శక్తి సామర్థ్యాలను ఉపయోగించు కునేలా చేయాలి. ఈ క్రమంలో విదేశాలకు భారీగా ఎగుమతి చేసేలా పంటలు పండించగల గాలి. దీంతో మనకు విదేశీమారకం కూడా ఆదా కాగలదు. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# బాటసారి

వూరికి దూరాన వున్న ఓ అడవిలో ఓ తల్లి జింక పాలు మరవని తన పిల్ల జింకతో జీవిస్తోంది. ప్రతి రోజు ఉదయం లేచి తన పిల్ల జింకను వెంట పెట్టుకొని అడవంతా తిరుగుతూ ఆకులు,అలములతో పొట్టను నింపుకొని అక్కడే వున్న కొలనులోని నీళ్ళను తాగి సాయంత్రానికల్లా ఇంటి ముఖం పట్టేది.

ఓ రోజు యథాతథంగా పిల్ల జింకను వెంటబెట్టుకొని అడవి లోపలికి వెళ్ళింది తల్లిజింక. అక్కడ దానికి కావలసిన ఆహారాన్నిపొట్ట నిండుగా తిని పిల్లకూ పెట్టుకొని ఓ వేప చెట్టు క్రింద సేద తీర సాగింది.

ఆ సమయంలో వేటగాడు ఒకడు తనవేపుకు



పరిగెత్తుకొంటూ రావటాన్ని గమనిం చింది తల్లిజింక. వాడు తనను,తన పిల్లను వేటాడుతాడన్న భయంతో వొణికిపోయి వాడికి చిక్కకుండా పిల్లను తీసుకొని వాయు వేగంతో అడవిని వదలి చాలా దూరం వెళ్ళి పోయింది. అంత దూరం వెళ్ళిన తరువాత తను ఎడారి ప్రదేశంలోకి వచ్చింద దని తెలుసుకొంది. తిరిగి అడవిలోకి వెళ్ళిపోవాలని ప్రయత్నించింది. కాని తను వచ్చిన దారిని మరిచి పోయింది. ఇక చేసేది లేక ఆ మండుటెండలో తన పిల్ల జింక తో నడవ సాగించింది. కాస్త దూరం నడిచాక వాటికి దాహం వేసింది. అవి నీళ్ళ కోసం చుట్టు ప్రక్కల చూశాయి. ఎక్కడా నీళ్ళ జాడ లేదు. ఇక చేసేది లేక, ఎండ వేడిమికి తట్టుకో లేక కాస్త దూరంలో వున్న ఓ వేప చెట్టు వద్దకెళ్ళి నీడన నిలబడ్డాయి.

ఆ సమయాన అటు వేపుగా ఓ బాటసారి వస్తున్నది గమనించింది తల్లిజింక. బహుశా అతను కూడా తన్ను, పిల్లను వేటాడడానికి వస్తున్న వేటగాడేమో ననుకొని తన పిల్ల జింకతో తప్పించుకోవటానికి ప్రయత్నించి అక్కడినుంచి కదిలింది.

అది గమనించిన బాటసారి"ఓ జింకల్లారా!ఆగండి. నేను వేటగాడిని కాను. బాట సారిని.మిమ్మల్ని ఏమీ చేయను. పారిపోవటానికి యత్నించకండి. " అన్నాడు.

బాటసారి మాటలు విన్న జింకలు టక్కున ఆగిపోయాయివాటికి ఓ ప్రక్క దాహం,మరో ప్రక్క భయం. జింకలను సమీపించిన బాటసారి, "జింకల్లారా! మిమ్మల్నిచూస్తుంటే మీరుంటున్న అడవి నుంచి దారి తప్పి ఇటు వచ్చినట్టున్నారు. పైగా దాహానికి మీ గొంతులు తడారిపోగా నీళ్ళకోసం వెతుకుతున్నట్టున్నారు"అన్నాడు.

"అవునయ్యా! దాహం తీర్చుకోవాలని నీళ్ళకోసమే వెతుక్కొంటూ చాలా దూరం వచ్చాము.ఎక్కడా నీళ్ళ జాడలేదు. తిరిగి వెళ్ళటానికి దారీ తెలియలేదు" అని కన్నీళ్ళు పెట్టుకుంది తల్లిజింక.

"దాహం వేయటంతో, నేనూ మంచి నీళ్ళ కోసమే ఇటు వస్తున్నాను. నాతో రండి. అదిగో అక్కడ చెలమ ఒకటి వుంది. అందులో నీళ్ళుంటాయి. తాగి దాహం తీర్చు కొందాం" అంటూ నడవసాగాడు బాటసారి. జింకలు భయంతోనే అతని వెంట నడి చాయి. చెలమ దగ్గరకు వెళ్ళి అందులోకి చూశాడు బాటసారి. చెలమలో కొంచం నీళ్ళే వున్నాయి. అవి ముగ్గురికి సరిపోవు. అందువల్ల సంశయిస్తూ నిలబడ్డాయి జింకలు.

అది గ్రహించిన బాటసారి, తల్లి జింకను చూసి"ఏమిటీ! నీళ్ళు ముగ్గురికి చాలవని సంశయిస్తున్నావా? పర్వాలేదు. అక్కడున్న నీళ్ళను నువ్వు నీ పిల్ల తాగి దాహం తీర్చుకొండి. ఆ పై మిగిలి వుంటే నేను తాగుతాను"అన్నాడు.

"అదెలాగయ్యా. చెలమను చూపింది మీరు. కనుక నీళ్ళను మొదట మీరే తాగాలి. మిగిలినవి నా పిల్లకు తాపుకుంటాను. అదే కదా న్యాయం"అంది తల్లిజింక.

తల్లిజింక నిజాయితితో కూడికొన్న మాటలు బాటసారికి నచ్చాయి. "నిజమే! నీలోని నిజాయితీ నాకు నచ్చింది. అందుకే నేనో ఉపాయం చెపుతాను. దాన్ని పాటించగలిగితే మన ముగ్గురి దాహం తీరి నెమ్మదించగలము" అన్నాడు.

"చెప్పండయ్యా!అలాగే చేద్దాం" అంది తల్లిజింక .

"నువ్వు మొదట నీ పిల్ల దాహాన్ని తీర్చాలనుకొంటున్నావు.మంచిదే!కాని నీ దాహం కూడా తీరాలి. మొత్తంలో ముగ్గురి దాహాలు తీరాలంటే చెలములో వున్న నీళ్ళు మనమిద్దరం తాగుదాం. మిగిలివుంటే నీ పిల్లకు తాపుకొందాం.లేకుంటే నీ పిల్లకు నీ పాలను ఇచ్చి దాహాన్ని తీర్చు. సమస్య తీరి పోతుంది. తరువాత ఈ దారినే మీరు అడవిలోకి వెళ్ళిపోవచ్చు. నేను తిన్న గా మా వూరికి ఇటు వేపు వెళతాను" అన్నాడు బాటసారి.

"అయ్యో!ఈ ఆలోచనే నాకు రాలేదయ్యా!నీళ్ళతోనే దాహం తీరుతుందనుకున్నానే తప్ప నా పాలతో కొంతమేరకు నా బిడ్డ దాహాన్ని తీర్చుకోవచ్చునన్న సంగతి మీరన్న తరువాతే గుర్తుకు వచ్చింది"అంటూ బాటసారితో పాటు తల్లి జింక నీళ్ళు తాగింది. పిల్ల జింకకు తన పాలను యిచ్చి దాహాన్నితీర్చింది. తరువాత అవి సంతోషంతో అడవిలోకి నడక సాగించగా, బాటసారి తన వూరి వేపుకు వెళ్ళి పోయాడు.

–బొందల నాగేశ్వరరావు,
చెన్నై. 9500020101

# సంప్రదాయరీతిలో ఉగ్రనారసింహ పుష్పయాగం

బ్రహ్మోత్సవాలలో అంతర్భాగంగా శుక్రవారం రాత్రి కోరిన కోర్కెలు తీర్చే దైవ మైన ఉ గ్రనారసింహుని పుష్పయాగాన్ని ఘనంగా నిర్వహించారు. లోక కళ్యాణార్థం, భక్తజన కోరికల సాఫల్యార్థం నిర్వహించిన పుష్పయాగం దేవస్థాన పౌరోహితులు పురుషోత్తమాచార్య, వేదవిదులు రమేశశర్మల ఆచార్యత్వంలో అర్చకులు నరసింహమూర్తి తదితరులు జరిపించారు. ఆలయ మంటపంలో పంచాబ్జమును చిత్రించి, పుష్పపీఠాసీనుల జేసి, నలువైపులా ద్వార కుంభాలనుంచి వాసుదేవ పుణ్యాహవాచనం, షోడశాక్షరీ మంత్ర పఠనం గావించి, చతుర్వేదాలతో, సంగీతాది కళలతో ఉగ్రనా రసింహుని సేవించగా భక్తిశ్రద్ధలతో కొలిచారు.

భక్తులు స్వామిని ఏడు ప్రదక్షిణలు గావించారు. దేవస్థాన వంశపారం పర్య యాజ్ఞికులు కందాళై పురుషోత్తమాచార్య, ఆస్థాన వేదపండితులు బొజ్జా రమేశశర్మ, ఆలయ అర్చకులు నేరేళ్ళ శ్రీనివాసాచార్య, శ్రీధరాచార్య, విజయ్, భాగస్వాములైన భక్తులకు, బిలోలికి చెందిన లక్ష్మీ నరసింహ దంపతులు పాలను వితరణ గావించగా, భగవదాశీస్సులను అందజే శారు. దేవస్థానం పక్షాన వేదపండిత సత్కారం చేశారు.



### వేంకటేశ్వర ఏకాంతోత్సవ వేడుకలు

శుక్రవారం రాత్రి దేవస్థానంలో నిర్వహించిన శ్రీవేంకటేశ్వర స్వామి ఏకాంతోత్సవ వేడుకలు వైభ వోపేతంగా జరిగాయి. వేంకటేశ్వర బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా దేవస్థానంలోని ప్రధానాల యమైన వేంకటేశ్వరుని దేవాలయంలో, సనాతన సాంప్రదాయ ఆచారం క్రమంలో రాత్రి 9.30 గంట లకు ప్రారంభమై అర్ధరాత్రి దాటే వరకు కొనసాగిన ఏకాంతోత్సవ ప్రత్యేక కార్యక్రమంలో ముందుగా ఏడు కొండల పెన్నిధి మూల విరాట్టును సర్వాంగ సుందరంగా, బిలోలికి చెందిన భక్తులు శంకర్ అరుగులవార్ సహకారంతో, దాతృత్వంతో, అర్చకులు నేరేళ్ళ శ్రీనివాసాచార్య, శ్రీధరాచార్య, మోహనాచార్య, కిరణ్ లు ప్రత్యేకంగా మున్నెన్నడూ లేని విధంగా, పుష్పాలంకృ తుల గావించి, విశేష ఉత్సవాలంకారాలతో తీర్చి దిద్దారు. అలంకృత ఉత్సవ మూర్తులను దేవాలయం నుండి మంగళ వాద్యాలతో కొనితెచ్చి, ధ్వజ స్థంభం వద్ద ప్రత్యేక పూజాదికాలొనర్చారు. వేద, శాస్త్ర, పురాణ, సంగీత, నృత్య, వాద్య, మౌనాది ప్రద క్షిణలు చేశారు. భక్తిశ్రద్ధాసక్తులతో ధార్మిక కార్యాను రక్తులు, సదాచారాభిలాషులైన భక్తులు తోడురాగా, ఆలయం చుట్టూ బోయీలు, మోహన్, కిరణ్, దేవస్థానం ఈఓ శ్రీనివాస్, అభివృద్ధ కమిటీ చైర్మన్ రామయ్య, సభ్యుల మార్గదర్శకత్వంలో, విధివిధాన వైష్ణవ వేదోక్త సాంప్రదాయ కార్యక్రమాలు జరిపారు. ఆరు ప్రదక్షి ణలు పూర్తయిన అనంతరం ఎవరు మాట్లాడినా కాశీలో గోహత్య చేసిన పాపఫలితం అనుభవించ గలరనే పురుషోత్తమా చార్య ప్రకటన తర్వాత చివరి మౌన ప్రదక్షిణ నిర్వహించారు. అనంతరం వేంకటేశ్వర మందిరమందు ఏర్పాటు చేసిన ఏకాంత స్థలంలో ఊయలలో అలమేలు మంగా పద్మావతీదేవి సహిత స్వామిని పవళింపు జేసి, సంగీతజ్ఞుల జోలపాట మధ్య, భక్తజన సమ క్షంలో ఏకాంత వేడుకలను నిర్వహించారు. కైమోడ్పులిడిన అశేష భక్తులు కన్నులారా అపురూప సన్నివేశాన్ని గాంచి అలౌకికానంద భరితులై తరించారు. వేడుకలలో



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# పంటలకు గిట్టుబాటు ధరలకు దక్కని హామీ

## రైతు సమస్యలపరిష్కారంలో మోడీ సర్కార్ నిర్లక్ష్యం

## ఫుడ్ ప్రాజెసింగ్ యూనిట్ల ఏర్పాటులోనూ కానరాని ఆసక్తి

న్యూఢిల్లీ,మార్చి25 : ఏటేటా వ్యవసాయంలో విత్తనాలు, పురుగు మందుల వ్యాపారస్థులు నకిలీలతో రైతులను నిలువునా ముంచుతున్నారు. అధికారులు చోద్యం చూస్తున్నారు. బ్యాంకు అధికారులు, ఏజెంట్లు కలిసి రైతులకిచ్చే ఋణాలలో కోత పెడుతున్నారు. అడ్తిదారులు, కమిషన్ ఏజెంట్లు, మార్కెట్ అధికారులు, అంతిమంగా అందరూ రైతులను ముంచడానికే సిద్ధంగా ఉ ంటున్నారు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకు సరిపోతుంది. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం కలసివచ్చినా ధరలు రాక నష్టపోతున్నారు. వర్షాలు పడని సంవత్సరంలో పంటలు ఎండిపోయి నష్ట పోతున్నారు. కాలం అయినా గాని, కరువు అయినా గాని రైతుకు మిగిలేది అప్పులే. మార్కెట్‌లో రైతును దోచుకునే శక్తులు నిరాటంకంగా విజృంభిస్తూనే ఉన్నాయి. రైతులకి మేలు చేస్తానన్న ప్రభుత్వాల ప్రకటనలు ఆచరణలోకి రావడం లేదు. అంతెందుకు రైతులకు గిట్టుబాటును మించి ధరలు దక్కేలా చేస్తామన్న ప్రధాని మోడీ వాగ్దానాన్ని నెరవేర్చగలగాలి. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగ దీస్తున్నాయి. ఈ విధానాలకు స్వస్తి పలికి నిపుణుల సలహాతో వ్యవసాయరంగాన్ని పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చేయాలి. అందుకు జాతీయ జలవిధానం కూడా అవసరమని గుర్తించాలి. జలవిధానంతో నదులను దారి మళ్లించగలిగితే నీటి కటకటలు రావు. ఈ యేడు వర్షాలు విపరీతంగా పడడమే గాకుండా వరదలు పొంగి నదులన్నీ ఉప్పొంగుతున్నాయి. ఈ దశలో నీటి సంరక్షణతో పాటు, రైతు సంక్షేమానికి చర్యలు తీసుకునే ప్రణాళికలు ముందుకు సాగాలి. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణమిదేనని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

కరోనా వేళ ప్రజలంతా గ్రామాలకు తరలారని, వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని అన్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయంరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిదని అంటున్నారు. బహుళజాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమి సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది.

దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అవసరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోతేనే మనకు గిట్టుబాటు కాగలదు.

## బ్యాంకులతీరుతో సామాన్యులకు కష్టాలు

న్యూఢిల్లీ,మార్చి25(ఆర్‌ఎన్‌ఎ): దేశం÷–లో బ్యాంకింగ్ రంగ సేవలు రానురాను పేదలకు దూరం అవుతున్నాయి. గతంలో ఎప్పుడూ లేనంతగా సర్వీస్ ఛార్జీలు, ఇతరత్రా ఛార్జీల పేరుతో వసూళ్లకు పాల్పడుతున్నాయి. ఎటిఎంల సేవలను పరిమితం చేశాయి. సామాన్యులను ప్రోత్సహించే విధానాలను పక్కనపెట్టాయి. దీనికి తోడు అనేక రకాల ఛార్జీలతో వినియోగదారులను చికాకు పరుస్తున్నాయి. ఇకపోతే యూనియన్ బ్యాంకులో ఆంధ్రాబ్యాంక్, కార్పోరేషన్ బ్యాకుల విలీనం పూర్తయి ఏడాది కావస్తున్న విలీన సమస్యలు తొలగలేదు. కస్టమర్లకు ఇంకా గందరగోళం తప్పడం లేదు. సమిప బ్యాంకుల విలీనం వల్ల ఖాతాదారుల సంఖ్యపెరిగి సేవలు ఆలస్యం అవుతున్నాయి. చెక్కుబుక్కులు, ఎటిఎం సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. వీటిని పట్టించుకునేందుకు బ్రాంచిల్లో అధికారులు శ్రద్ధ చూపడం లేదు. ఈ క్రమంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) వినియోగదారులకు ఈ మధ్య కాలంలో మళ్లీ దగ్గర కావడానికి యత్నిస్తోంది. కరోనాతో డీలాపడ్డ బ్యాంకింగ్ రంగాన్ని పట్టాలకెక్కించేందుకు అన్ని బ్యాంకులు యత్నిస్తున్నాయి. గృహ,వాహన రుణాలపై వడ్డీలు తగ్గిస్తోంది. అలాగే కస్టమర్లపై ఎడాపెడా వడ్డింపులకు దూరంగా ఉ ండాలని చూస్తోంది. ఇప్పటికే బ్యాంకుల తీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉంది. కరోనా కష్ట కాలంలోనూ బ్యాంకులు తమ బుద్ధి పోనిచ్చుకోలేదు. రుణాలపై రిజర్వ్ బ్యాంకు మారిటోరియం విధించినా వడ్డీలు మాత్రం తడిసి మోపెడు అయ్యాయి. ఇకపోతే అనేక బ్యాంకులు డెబిట్, క్రెడిట్ కార్డులు తొలగించి, మరిన్ని డిజిటల్ చెల్లింపు విధానాలను అమల్లోకి తీసుకు రావాలని యోచిస్తున్నాయి. ఆన్‌లైన్ లావాదేవీలను ప్రోత్సహించాలని చూస్తోంది. దేశంలో అయిదోవంతు జనాభాకు ఎస్‌బీఐ బ్యాంకింగ్ సేవలు అందిస్తోంది. ఎస్‌బీఐ ఖాతాదార్లలో అత్యధికులు డెబిట్‌కార్డులపై ఆధారపడి ఉన్న సంగతి విదితమే. అయినా కూడా బ్యాంకింగ్ వ్యవస్థ నుంచి ప్లాస్టిక్ కార్డులను తొలగించాలన్నది తమ యోచన అని, ఇది సాధ్యం చేయగలమని భావిస్తున్నట్లు ఎస్‌బీఐ ఛైర్మన్ గతంలో తెలిపారు. ఎస్‌బీఐ అందుబాటులోకి తెచ్చిన యోనో వంటి యాప్‌ల ద్వారా, దేశీయంగా డెబిట్ కార్డుల వినియోగాన్ని తగ్గించగలమనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దేశం మొత్తంమీద దాదాపు 93 కోట్ల డెబిట్, క్రెడిట్‌కార్డులు వినియోగంలో ఉన్నాయని వెల్లడించారు. యోనో యాప్ సాయంతో ఏటీఎంల నుంచి నగదు ఉపసంహరించవచ్చని, కార్డు లేకుండా దుకాణాల్లో చెల్లింపులు పూర్తి చేయవచ్చని పేర్కొన్నారు. కొన్ని ఉత్పత్తుల కొనుగోలుకు యోనో యాప్ ద్వారా రుణం కూడా పొందవచ్చని, అందువల్ల క్రెడిట్‌కార్డు కూడా 'బేబులో ప్రత్యామ్నాయ సాధనం'గా మిగిలిపోతుందని వివరించారు. రాబోయే అయిదేళ్లలో దేశీయంగా కార్డు అవసరం అత్యంత పరిమితం అవుతుందని, వర్చువల్ కూపన్లే ప్రధానపాత్ర పోషిస్తాయని తెలిపారు. చెల్లింపులకు ప్రస్తుతం అనుసరిస్తున్న క్యూఆర్ కోడ్ విధానం కూడా ఖరీదైనదేనని పేర్కొన్నారు.

# మన సంప్రదాయం అలవాట్లే మనకు శ్రీరామ రక్ష

భారతదేశ ఆహారపు అలవాట్లలో అతిముఖ్యమైనది వంట నూనెలు. ఒకప్పుడు మన దేశ ప్రజలు ఏలాంటి నూనెలు వినియోగించేవారో తెలుసా? మనము ఏదైతే ఆహారంగా తీసుకుంటామో వాటి నుండి వచ్చే నూనెలు మాత్రమే వాడే వారం. ఉదాహరణకు



కొబ్బరి తింటాం కొబ్బరినూనె వాడుతాం. నువ్వులు తింటాం నువ్వుల నూనె వాడుతాం. పల్లీలు చాలా రకాలుగా వాడుతాం, తింటాము. పల్లి నూనె వాడుతాం. ఆవాలు తింటాం. ఆవాల నూనె తింటాం. ఇలా ఎన్నో మనం తినే ఆహారధాన్యాల నుంచి వచ్చే నూనెలు మాత్రమే మనం తినేవాళ్ళం. ఇక్కడ జరుగుతున్నదేమిటి. పామాయిల్ విత్తనాలు మనుష్యులు తినరు, కానీ పామాయిల్ నూనె మాత్రం తింటాం. సన్ ఫ్లవర్ విత్తనాలు తినం, కానీ సన్ ఫ్లవర్ నూనె మాత్రం తింటాం. ప్రపంచంలోనే సాంప్రదాయక ఆహారం తినే భారతదేశంలో జరుగుతున్నదేమిటి. పశువులు తినే విత్తనాల నుంచి మాత్రమే సేకరించిన నూనెలు వాడుతున్నాం. ఒకప్పుడు భారతదేశ ప్రజలకు అవసరమైన దానికంటే ఎక్కువ నూనెలు మనదేశంలోనే ఉత్పాదన జరిగేది. కానీ మన ప్రభుత్వాలు వాటన్నింటినీ పాతరవేసి ఇప్పుడు 84 శాతం వంట నూనెలు (పశువులు తినేటివి) దిగుమతులు చేసుకుంటున్నాం. మనదేశంలో సంప్రదాయ నూనెలకు దేశానికి సరిపోయే అన్ని వనరులు కలిగి ఉన్న ఆ వైపు మొగ్గుచూపరు. ఎందుకంటే ఇందులో మరో భారీకుట్ర దాగివుంది. ఎప్పుడైతే మన దేశ ప్రజలు సంప్రదాయక నూనెలు తింటారో ఈ దేశం ఆరోగ్యకరమైన దేశంగా తయారవుతుంది. అది మెడికల్ మాఫియాకు మింగుడు పడదు. మెడికల్ మాఫియాకు ప్రపంచంలో అతిపెద్ద మార్కెట్ భారతదేశం. ప్రపంచంలోనే జనాభా పరంగా మందులపై అతిఎక్కువ ఖర్చు పెడుతున్న దేశం మనది. ఒకప్పుడు బొగ్గుతో పళ్ళు తోమేవారం అప్పుడు పళ్ళ నొప్పులు రాలేదు, గొడ్డుకారంతో తినేవాళ్ళం అప్పుడు అల్సర్ రాలేదు. కానీ ఇప్పుడు పంటినొప్పి, అల్సర్ లేని వ్యక్తి ఉన్నాడా? మనదేశ సంప్రదాయ నూనెలు మానేసి, పశువులు తినే విత్తనాల నుంచి సేకరించిన నూనెలను అందులోనూ కల్తీ తిని మన ఆరోగ్యాన్ని నిర్వీర్యం చేస్తున్న దాన్ని చూస్తున్న మన పాలకులను ఏమనాలి?

ఇలాంటి చెడు నూనెలు తినడంవల్ల 40 ఏండ్ల యువకుడికి చర్మపై ముడుతలు పడడం వాటికి క్రీములు రాసుకోవడం. అభివృద్ధి చెందిన దేశంగా చెప్పుకొంటున్న భారతదేశం సరాసరి వయస్సు 70.42 శాతం ఈరోజు ప్రపంచంలో 136 వ స్థానం. ప్రపంచంలో సరాసరి వయస్సులో మొదటి స్థానం అతిచిన్న దేశం హాంగ్ కాంగ్ 85.29 శాతం ఉంది. మనదేశంలో కార్పొరేట్ రంగాలు, మెడికల్ మాఫియా, రాజకీయాలు కలిసి సంప్రదాయక నూనెలకు అడ్డుకట్ట వేసి దేశప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతుతున్నాయి. మనదేశ సంప్రదాయ నూనెలు తింటే దాదాపు 80 శాతం రోగాలు మన దరిచేరవ్..ఆఖరుకు చిన్నమాట. అభివృద్ది చెందిన దేశంగా చెప్పుకొంటున్న దేశం సరాసరి వయస్సుల్లో 136 వ స్థానం. సిగ్గుపడాలి మనం.

ఇప్పటికైనా కళ్ళు తెరుద్దాం.
సంప్రదాయ పరమైన అలవాట్లు అలవర్చుకుందాం.



బాస ప్రకాష్
సామాజిక కార్యకర్త
9618635682

## యుద్ధాన్ని విరమించనున్న రష్యా!!

మొదటిపేజీ తరువాయి..

వెనుకంజ వేయడం లేదు ప్రస్తుతానికి. ఇంకోవైపు తమ శక్తికి మించి పోరాడుతున్న యుక్రెయిన్ మరిన్ని ఆయుధాల కోసం అమెరికా ను, యూరోపియన్ దేశాలను అడుక్కుంటోంది. అదేసమయంలో యుద్ధానికి ముగింపు పలికే దిశగా భారత్ , చైనా , జర్మనీ లాంటి దేశాలు చొరవ చూపాలని యుక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ తరచూ కోరుతున్నారు. దేశ రాజధానిని రష్యా దురాక్రమణ నుంచి రక్షించుకోవడమే కాకుండా ఆల్‌రెడీ రష్యా ఆక్రమించుకున్న ప్రాంతాలను సైతం తిరిగి స్వాధీనం చేసుకునేందుకు యుక్రెయిన్ మిలిటరీ ప్రయత్నిస్తోంది. అందుకోసం మరిన్ని ఆయుధాలు కావాలని, యాంటీ ట్యాంకర్ మిస్సైళ్ళు కావాలని పోలండ్ బ్రిటన్, అమెరికా దేశాలను కోరుతోంది. రష్యన్ల దాడులతో యుక్రెయిన్‌లోని పలు నగరాల్లో విధ్వంసం జరిగిపోయింది. తొలుత ఖార్కీవ్.. ప్రస్తుతం పోర్ట్ సిటీ మరియుపోల్ వంటి నగరాలైతే ఒకట్రెండు దశాబ్దాల పాటు పునర్నిర్మాణం చేసినా సాధారణ స్థాయికి చేరుకోలేవన్న స్థాయిలో దెబ్బతిన్నాయి. దేశ రాజధాని కీవ్, ఎల్వీవ్, జఫరోజియా, ఒడెస్సా వంటి నగరాలు కూడా చాలా మటుకు విధ్వంసానికి గురయ్యాయి. కీవ్ రాజధానికి సహజసిద్ధంగా రక్షణగా వున్న నది కారణంగా రాజధానిలో 80 శాతం సేఫ్‌గా వుందని తెలుస్తోంది. అయితే.. అమెరికా తమకందించిన యాంటీ ట్యాంకర్ మిస్సైళ్ళతోనే కీవ్ నగరాన్ని యుక్రెయిన్ మిలిటరీ రక్షించుకోగలిగిందని తెలుస్తోంది. ఇదిలా వుండగా.. ఫిబ్రవరి 24వ తేదీన యుక్రెయిన్ మిలిటరీ దాడులను ప్రారంభించిన రష్యా కూడా నెల రోజుల తర్వాత కూడా తామనుకున్నది సాధించలేకపోతోంది. దాంతో తూర్పు యుక్రెయిన్ ప్రాంతాన్ని తమ గుప్పిట్లోకి తీసుకునేందుకు రచించిన ప్లాన్ బీని అమలు చేస్తోంది. బ్లాక్ సీలోకి చొచ్చుకుపోయినట్లున్న క్రిమియాపై దాదాపు ఎనిమిదేళ్ళుగా ఆధిపత్యం కొనసాగిస్తూ వచ్చిన రష్యా.. అక్కడ్నించి ఈశాన్య యుక్రెయిన్‌లోని డాన్ బాస్ వరకు వున్న ప్రాంతాన్ని యుక్రెయిన్ నుంచి విముక్తం చేయాలని చూస్తోంది రష్యా. అందుకే గత వారం, పది రోజులుగా ఆగ్నేయ యుక్రెయిన్ ఏరియాలో వున్న సముద్ర తీర నగరం మరియుపోల్‌ని విధ్వంసం చేస్తోంది. ఆ నగరం గనక వశమైతే.. క్రిమియా నుంచి ఈశాన్య యుక్రెయిన్‌లోని డాన్ బాస్ వరకు వున్న ఏరియా రష్యా ఆధీనంలోకి వెళుతోంది. ఆ తర్వాత ఆ ఏరియాకు స్వతంత్రం ప్రకటిస్తూ.. దాన్ని గుర్తించాలంటూ యుక్రెయిన్ ప్రభుత్వం ముందు షరతు విధించే యోచనలో రష్యా వున్నట్లు తెలుస్తోంది. ఈ షరతు అంగీకరించడంతోపాటు.. నాటో సభ్యత్వ ప్రయత్నాలను శాశ్వతంగా వదిలేస్తేనే సైనిక దాడులను ఆపాలని పుతిన్ భావిస్తున్నట్లు రష్యన్ మీడియా అంచనా వేస్తోంది. ఇంకోవైపు యుక్రెయిన్‌పై రష్యా సేనలు పలు చోట్ల విరుచుకుపడుతున్నాయి. కీవ్, ఖార్కీవ్, మరియుపోల్‌లో క్షిపణులు, బాంబు దాడులు చేస్తున్నాయి. మరియుపోల్‌లో ఓ థియేటర్‌పై జరిపిన బాంబు దాడిలో 300 మంది మరణించినట్లు తెలుస్తోంది. యుక్రెయిన్ వ్యూహాత్మక ఓడరేవు నగరమైన మరియుపోల్‌లో వందల మంది ఆశ్రయం పొందుతున్న థియేటర్‌పై గత వారంలో రష్యా జరిపిన దాడుల్లో 300 మంది మృతిచెంది ఉంటారని వార్తా కథనాలు వచ్చాయి. మరియుపోల్‌లోని ఓ డ్రామా థియేటర్‌పై రష్యా జరిపిన దాడిలో సుమారు 300 మంది ప్రాణాలు కోల్పోయినట్టు ప్రత్యక్ష సాక్షులు కూడా తెలిపారు. నెలరోజులుగా యుక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. దీంతో లక్షలాది మంది ప్రజలు తాగునీరు, ఆహారం దొరక్క ఆకలితో అలమటిస్తున్నారు. రష్యా బలగాల షెల్లింగ్ దాడులతో బిక్కుబిక్కుమంటున్నారు. చిన్నారులు, మహిళల పరిస్థితి మరీ దయనీయంగా మారింది. యుక్రెయిన్‌పై రష్యా దండయాత్ర కొనసాగుతోంది. రాజధాని కీవ్‌తో పాటు పలు నగరాలపై రష్యా క్షిపణి దాడులు కొనసాగుతున్నాయి. ఇస్కంధర్ మిస్సైల్స్‌ను తాజాగా ప్రయోగించింది రష్యా. నాటో వార్నింగ్‌ను లైట్‌గా తీసుకున్న పుతిన్ దాడులను రెట్టింపు చేయాలని రష్యా సైన్యానికి ఆదేశాలు జారీ చేసినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. ఇంకోవైపు అమెరికా అధ్యక్షుడు బైడెన్ పోలండ్ పర్యటన ఆసక్తికరంగా మారింది. యుక్రెయిన్ సరిహద్దుకు కేవలం 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న పోలండ్ సిటీకి చేరుకున్నాడు బైడెన్. ఈ పర్యటన రష్యాను మరింత ఆగ్రహానికి గురి చేసే అవకాశాలు కన్పిస్తున్నాయి. తమను కవ్విస్తే అణుయుద్ధం తప్పదని రష్యా ఇప్పటికే హెచ్చరించింది. ఈనేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ యూరప్ పర్యటన మరింత హీట్ పుట్టిస్తోంది. మూడో ప్రపంచ యుద్ధంగా మారే ప్రమాదముందా అన్న టెన్షన్ నెలకొంది. రష్యా అణు యుద్ధం బెదిరింపులతో..యుక్రెయిన్‌కు మద్దతుగా నాటో దళాలను మోహరించారు. తూర్పు భాగానికి 40 వేల మంది నాటో సైనికులు చేరుకున్నారు. రష్యా బలగాలకు తోడుగా చెచెన్ ఫైటర్స్ కూడా పలు నగరాల్లో యుక్రెయిన్ సైన్యంపై దాడులు చేస్తున్నారు. మరియుపోల్‌లో ఓ బిల్డింగ్‌లో ఉన్న ఉక్రెయిన్ సైనికులపై చెచెన్ ఫైటర్స్ మెరుపుదాడి చేశారు. ఇప్పటిదాకా ఒక ఎత్తు..ఇక నుంచి మరో ఎత్తు..ఎస్..యుక్రెయిన్-రష్యా యుద్ధం మొదలై నెల పూర్తయింది. అయితే ఇప్పటివరకు రష్యా పెద్దగా సాధించిందేమీ లేదు. ఈ పరిస్థితుల్లో మరింత ఉక్రోషంతో విచ్చలవిడిగా భీకర దాడులు చేస్తోంది. సూపర్ పవర్‌ఫుల్ బాంబులతో విరుచుకుపడుతోంది. అదేసమయంలో రష్యా సేనల్ని యుక్రెయిన్ బలగాలు దీటుగా ప్రతిఘటిస్తున్నాయి. ఇప్పటివరకు 16 వేల 100 మందికి పైగా రష్యన్ సైనికుల్ని మట్టుబెట్టినట్టు యుక్రెయిన్ రక్షణ మంత్రిత్వశాఖ ప్రకటించింది. దీంతో పాటు 561 యుద్ధ ట్యాంకులు, 1625 సాయుధ శకటాలు, 115 యుద్ధ విమానాలు, 125 హెలికాప్టర్లతో పాటు భారీగా యుద్ధ సామగ్రిని ధ్వంసం చేసినట్టు ప్రకటించుకుంది. యుక్రెయిన్ రాజధాని కీవ్‌లో అత్యంత భయంకర, దయనీయ పరిస్థితి నెలకొంది. కీవ్‌పై పట్టుకోసం సర్వశక్తులూ ఒడ్డుతోంది రష్యా. నెల రోజులుగా అస్త్రశస్త్రాలు ప్రయోగిస్తున్నా..కీవ్‌ను చేజిక్కించుకోలేకపోయింది. రష్యన్ దళాలను తీవ్రంగా ప్రతిఘటిస్తోంది యుక్రెయిన్ ఆర్మీ. ఆ ఉక్రోషంతో పాటు పశ్చిమ దేశాలు జెలెన్‌స్కీ సేనకు సాయం చేస్తున్నాయని రగిలిపోతున్న రష్యా..దాడులను మరింత ముమ్మరం చేసింది. కీవ్ నగరాన్ని వీడుతున్న శరణార్థుల ట్రైన్ పైనా బుల్లెట్ల వర్షం కురిపిస్తోంది. లేటెస్ట్‌గా కీవ్ నుంచి ఇవనో ఫ్రాంక్విస్క్ నగరానికి వెళుతున్న రైలుపై దాడి చేశాయి. ఈ ఘటనలో 3 బోగీలు ధ్వంసమయ్యాయి. ఐతే రైలు లోకో పైలట్ సాహసోపేతంగా ముందుకు తీసుకెళ్లి..షెల్లింగ్ నుంచి బయటపడేశాడు. ఇంకోవైపు యుక్రెయిన్‌లో యుద్ధం ముగించాలని రష్యాపై అంతర్జాతీయంగా ఒత్తిడి పెరుగుతోంది. జీ7, జీ20 కూటముల నుంచి కూడా రష్యాను బహిష్కరించాలన్న డిమాండ్లు బలంగా వినిపిస్తున్నాయి. మరోవైపు రష్యా వేల సంఖ్యలో సైనికులతో పాటు భారీగా ఆయుధాలను కూడా కోల్పోతోంది. ఈ నేపథ్యంలో యుక్రెయిన్‌పై వార్‌కు ముగింపు పలికేందుకు రష్యా సన్నాహాలు చేసుకుంటున్నట్టు తెలుస్తోంది. మే 9న యుద్ధాన్ని ముగించే అవకాశమున్నట్టు యుక్రెయిన్ ఆర్మీ అంచనా వేస్తోంది. నాజీ జర్మనీపై విజయం సాధించిన రోజుగా రష్యాలో మే 9న విజయోత్సవ్ జరుపుకుంటారు. ఆ రోజునాటికి యుద్ధం ముగియాలని రష్యన్ బలగాలకు అధ్యక్షుడి నుంచి సమాచారం వచ్చినట్టు తెలుస్తోంది. ఈలోగా టార్గెట్ పూర్తి చేయాలని తన సైన్యానికి ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం.

## తెలంగాణను అవమానించేలా పీయూష్ వ్యాఖ్యలు

**ఇందుకు మూల్యం చెల్లించుకోక తప్పదు**
**బీజేపీ నేతలను గ్రామాల్లోకి తిరగనీయకుండా చేయాలి**
**మీడియా సమావేశంలో ఎర్రబెల్లి, పల్లా**
**కేంద్రం తీరు దారుణం**
**పండించిన పంట మొత్తం కొనాల్సిందే**
**పీయూష్ గోయల్ దిష్టిబొమ్మ దగ్ధం**
**కేంద్రానికి బుద్ధి చెబుతామన్న మంత్రి ఇంద్రకరణ్**

హైదరాబాద్,మార్చి25: తెలంగాణ ప్రజలను నూకలు తినమనండి అనే రీతిలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడి అవమాపరిచారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు. ధాన్యం సేకరణతో పాటు నూకలు ఎవరు తింటారో తేల్చుకుందామని బీజేపీ నాయకులకు దయాకర్ రావు సవాల్ విసిరారు. టీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో రాష్ట్ర రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డితో కలిసి దయాకర్ రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రజలను అవమానపరిచేలా, కించపరిచేలా మాట్లాడిన పీయూష్ గోయల్‌కు బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందన్నారు. రాష్ట్ర బీజేపీ నేతలు సిగ్గులేకుండా కేంద్రానికి వంత పాడే ధోరణిని మానుకోవాలని సూచించారు. తెలంగాణ నుంచి



నలుగురు బీజేపీ ఎంపీలు ఉన్నా.. ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. రాష్ట్రంలో వ్యవసాయానికి వైభవం తీసుకొచ్చింది ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమే అని ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు. ఇంజినీర్లు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా వ్యవసాయం వైపు మొగ్గు చూపుతున్నారంటే కేసీఆర్ తీసుకుంటున్న రైతు అనుకూల విధానాలే కారణమని స్పష్టం చేశారు. పట్టణాల నుంచి ప్లలెలకు ప్రజలు వలసపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. కేంద్రం రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చలేదు. మా నాన్న బతికుంటే కేసీఆర్ విధానాలతో బతికిన వ్యవసాయాన్ని చూసి సంతోషించే వారని దయాకర్ రావు గుర్తు చేశారు. తెలంగాణ రైతులను పట్టించుకోకుండా కేంద్రానికి వంత పాడుతున్న బీజేపీ నేతలను ఢిల్లీకి తరమాలని దయాకర్ రావు సూచించారు. వడ్లు కొనిపించే దాకా బీజేపీ నేతలను గ్రామాల్లో అడుగు పెట్టనివ్వొద్దని చెప్పారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కు సిగ్గుండాలి. వ్యవసాయ చట్టాలపై రైతులు కేంద్రం మెడలు వంచినట్టే.. తెలంగాణ రైతులు కూడా ఏకమై ధాన్యం కొనేదాకా ఉద్యమిస్తారని ఎర్రబెల్లి స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అహంకారపూరిత మాటలు మాట్లాడి తెలంగాణ ప్రజలను అవమానపరిచాడని రాష్ట్ర రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి ధ్వజమెత్తారు. డబుల్ ఇంజిన్ గురించి మాట్లాడే బీజేపీ నేతలు ధాన్యం కొనుగోలుపై ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారని మండిపడ్డారు. ఉత్తర భారతదేశానికో నీతి, దక్షిణ భారతదేశానికో నీతి అన్నట్టు కేంద్రం వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. కేసీఆర్ తెలంగాణ, రైతు వ్యతిరేకి అని గోయల్ వ్యాఖ్యానించడం సరికాదన్నారు. కేసీఆర్ రైతు వ్యతిరేకి అయితే 3 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం తెలంగాణలో ఎందుకు పండిందని ప్రశ్నించారు. పీయూష్ గోయల్ చరిత్ర తెలుసుకోకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. నలుగురు బీజేపీ ఎంపీలు కేంద్రానికి తప్పుడు సమాచారం ఇస్తూ తెలంగాణకు ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. పీయూష్ గోయల్ వెలికి వేషాలు మానుకోవాలని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలు నూకలు తినాలని వ్యాఖ్యానించిన గోయల్.. రాష్ట్ర ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు పీయూష్ దగ్గరికి వెళ్లి తెలంగాణ ధాన్యం కొనాలని డిమాండ్ చేయాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి సూచించారు.కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తెలంగాణ ప్రజలు నూకలు తినాలని అంటూ అవమాన పరిచేలా మాట్లాడుతున్నారని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి మండిపడ్డారు. వడ్లు కొనుగోలు చేయాలని చట్టంలో ఉన్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. తెలంగాణ రైతులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ దిష్టిబొమ్మను తాంసీ మండలం పొన్నారిలో మంత్రి ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్ నేషన్-వన్ ప్రొక్యూర్మెంట్ పాలసీని వెంటనే ప్రకటించి, అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశం మొత్తం మీద అన్ని రకాల ధాన్యాలకు వర్తించే విధంగా ఏకరీతి జాతీయ ధాన్య సేకరణ విధానాన్ని రూపొందించాలన్నారు. వరి ధాన్యాన్ని వందశాతం పూర్తిగా ఎఫ్సీఐ ద్వారా కొనుగోలు చేయాలన్నారు. రైతు వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం విడనాడలని, లేకపోతే రైతన్నలతో కలిసి నిరస సెగలు ఢిల్లీని తాకేలా పోరాటం చేస్తామని హెచ్చరించారు. పంజాబ్‌లో రెండు పంటలు కొంటున్న కేంద్రం తెలంగాణలో వడ్లు ఎందుకు కొనడం లేదని ప్రశ్నించారు. వ్యవసాయ చట్టాలకు నిరసనగా ఆందోళన చేస్తున్న 700 మంది రైతులను కేంద్రం పొట్టన పెట్టుకుందని విమర్శించారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచి రైతులు ప్రజలపై భారం మోపింది. కేంద్రమంత్రి పీయూష్ గోయల్ అహంకార ధోరణిలో సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడని ధ్వజమెత్తారు. ఎన్నికల్లో ప్రజలు కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. మన రాష్ట్ర రైతాంగం పండించిన వరి ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతుందని ఇంద్రకరణ్ రెడ్డి ధ్వజమెత్తారు. వరి ధాన్యం కొనుగోళ్లపై కేంద్ర వైఖరిరికి నిరసనగా చేపట్టబోయే ఆందోళనలు, భవిష్యత్ కార్యాచరణపై నియోజకవర్గస్థాయి టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తల సన్నహాక సమావేశానికి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ గ్రామపంచాయతీ, మండల ప్రజాపరిషత్, జిల్లా, మండల స్థాయి రైతుబంధు సమన్వయ సమితి, మార్కెట్ కమిటీ, పీఏసీఎస్, డీసిసిబీ, డీసీఎంస్, మున్సిపాలి టీల్లో తీర్మానాలు చేయాలని చెప్పారు. అందరిని సమన్వయ పరుస్తూ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. యాసంగిలో రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయకపోతే కేంద్రంపై తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

## హైకోర్టు తీర్పు నచ్చకపోతే సుప్రీం ఉందికదా

**అసెంబ్లీలో సిఎం జగన్ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి**
**ధాన్యం కొనుగోళ్లపై కెసిఆర్ తీరుపై ఆగ్రహం**
**ఎపికి లేని ఇబ్బంది తెలంగాణకే ఎందుకని ప్రశ్న**

న్యూఢిల్లీ,మార్చి25: ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. శుక్రవారం ఆయన ఇక్కడ మీడియా సమావేశంలో మాట్లాడుతూ న్యాయస్థానాన్ని అందరూ గౌరవించాలన్నారు. ఒకవేళ కోర్టు ఇచ్చే తీర్పు నచ్చకపోతే సుప్రీంకోర్టుకు వెళ్లొచ్చునని, ఆ అవకాశం కూడా ఉందని అన్నారు. వ్యవస్థలను ఎప్పుడూ దెబ్బతీయకూడదని ఆయన సూచించారు. శాసనసభ, న్యాయవ్యవస్థ, పత్రికా, మీడియా రంగం చాలా కీలకమైన



వ్యవస్థలను వాటిని కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇక తెలంగానపై మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని చూస్తే జాలి వేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎద్దేవ చేశారు. రాజకీయ చదరంగంలో రైతుల్ని బలిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన కుటుంబానికి అధికారం నిలబెట్టు కోవడానికి రైతులను కేసీఆర్ బలి చేస్తున్నారని విమర్శించారు. కొడుకుకు అధికారం ఇచ్చేందుకు జరిగే ప్రయత్నాల్లో బీజేపీ పై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్రం వైఖరి మారలేదన్నారు. రాష్ట్రంతో చేసుకున్న అగ్రిమెంట్‌ను ఎక్కడా దాటడం లేదు.. గత నెలలో కేంద్ర ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేస్తే తెలంగాణ హాజరుకాలేదన్నారు. అంతే కాకుండా గతంలో ఇచ్చిన టార్గెట్ ఇంత వరకు కేసీఆర్ ప్రభుత్వం పూర్తిచేయలేదని.. ఇంత వరకు ఆ బియ్యం పంపలేదన్నారు. పంజాబ్‌లో కొంటున్నారు అంటూ తెలియకుండా మాట్లాడుతున్నారు. పంజాబ్‌లో ఏటా ఒక్కసారి మాత్రమే ధాన్యం వస్తుందన్నారు.. అయితే ఏపీకి లేని సమస్య తెలంగాణకు మాత్రమే ఎందుకొస్తుందంటూ ప్రశ్నించారు. ఏ రైతు కూడా బాయిల్డ్ రైస్ పండించడు.. మిల్లింగ్‌లోనే అది బాయిల్డ్ రైస్‌గా మారుతుంది.. మంత్రులు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని.. తెలుసుకుని మాట్లాడితే మంచిదని హితవు పలికారు. ఆంధ్రప్రదేశ్ లో లేని సమస్య తెలంగాణకు ఎందుకు వస్తుందన్నారు. కేంద్రానికి వ్యతిరేకంగా కేసీఆర్ హెలికాప్టర్లు వేసుకొని దేశమంతా తిరుగుతున్నారని విమర్శించారు కిషన్‌రెడ్డి. ఆయన ఎన్ని ప్రయత్నాలు చేసినా 4 రాష్ట్రాల ఎన్నికల్లో గెలిచామని రేపు తెలంగాణలోనూ అధికారంలోకి వస్తామని స్పష్టం చేశారు. కరోనా సమయంలో పెట్రోల్ రెట్లు పెరిగితే చాలా రాష్ట్రాలు పన్నులు తగ్గించుకున్న.. తెలంగాణ ఎందుకు తగ్గించలేదని ప్రశ్నించారు. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా పెట్రోల్ పై 20 వేల కోట్లు అదనపు భారం పడుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# బెంగాల్లో క్షీణించిన శాంతిభద్రతలు

**బీర్భూమి ఘటనపై కంటతడి పెట్టిన రూపా గంగూలి**
**రాష్ట్రపతి పాలనకు డిమాండ్**

న్యూఢిల్లీ,మార్చి25: బీర్భూమ్ హింసాత్మక ఘటనపై పార్లమెంటులో శుక్రవారంనాడు మాట్లాడుతూ బీజేపీ ఎంపీ రూపా గంగూలీ భావోద్వేగానికి లోనయ్యారు. కంతటడి పెట్టారు. బీర్భూమ్‌లోని బొగ్తుయ్ గ్రామంలో ఇళ్లకు అగంతకులు నిప్పుపెట్టడంతో 8 మంది సజీవదహనం కావడం కలిచి వేస్తోందని అన్నారు. పశ్చిమబెంగాల్‌లో శాంతి భద్రతల పరిస్థితి క్షీణించిందని ఆవేదన వ్యక్తం చేశారు. పశ్చిమబెంగాల్‌లో రాష్ట్రపతి పాలనకు మేము డిమాండ్ చేస్తున్నాం. అక్కడ సామూహిక హత్యలు జరిగాయి. ఇంకెతమాత్రం అక్కడ బతకలేమంటూ ప్రజలు ప్రాణాలు అరచేతిలో పట్టుకుని పారిపోతున్నారు' అని ఆమె అన్నారు. పశ్చిమబెంగాల్‌లో ప్రజలు నోరు విప్పి మాట్లాడలేని పరిస్థితిలో ఉన్నారని ఆమె పేర్కొన్నారు. హంతకులను ప్రభుత్వం కాపాడుతోందని ఆరోపించారు. ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత ప్రజలను చంపుకుంటున్న ప్రభుత్వం దేశంలో మరెక్కడా లేదన్నారు. మనం మనుషులం. మానవీయత లోపించిన రాజకీయాలు చేయకూడదని రూపాగంగూలీ విరుచుకుపడ్డారు. టీఎంసీ పంచాయితీ అధికారి హత్యానంతం బీర్భూమ్ జిల్లాలో ఈ వారం మొదట్లో చెలరేగిన హింసాకాండలో ఇద్దరు పిల్లలు సహా ఎనిమిది మంది సజీవహదనమయ్యారు. ఈ హింసాకాండపై సీబీఐ దర్యాప్తునకు కోల్‌కతా హైకోర్టు శుక్రవారంనాడు ఆదేశించింది. ఈ కేసు దర్యాప్తు కోసం పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ సంబంధిత కేసు పత్రాలను, అరెస్టు చేసిన వ్యక్తులను సీబీఐకి అప్పగించాలని ఆదేశాలిచ్చింది. బీర్భూమ్ మారణహోమంలో అనుమనితులెవ్వరినీ విడిచిపెట్టవాదని మమతా బెనర్జీ ఆదేశాలతో తారాపీఠ్ టౌన్‌లోని ఒక హోటల్ సమీపంలో స్థానిక టీఎంసీ నేత అనరుల్ హుస్సేన్‌ను పోలీసులు గురువారం అరెస్టు చేశారు.

## ఏవియేషన్ షోను ప్రారంభించిన జ్యోతిరాదిత్య

హైదరాబాద్‌కు గర్వకారణమన్న మంత్రి వేముల

హైదరాబాద్,మార్చి25: వింగ్స్ ఇండియా పేరుతో నిర్వహిస్తున్న ఏషియన్ బిగ్గెస్ట్ ఏవియేషన్ ఎక్స్‌పోను పౌరవిమాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డితో పాటు సివిల్ ఏవియేషన్ సెక్రటరీ రాజీవ్ బన్సల్, ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ సంజీవ్ కుమార్ పాల్గొన్నారు. సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీ, ఫిక్కీ సంయుక్తంగా నిర్వహిస్తున్న వింగ్స్ ఇండియా ఎక్స్ పో గురువారమే ప్రారంభమైంది. అయితే అధికారికంగగా శుక్రవారం జ్యోతిరాదిత్య ప్రారంభించారు. ఈ నెల 27 వరకు వింగ్స్ ఇండియా ఎక్స్ పో కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఎయిరో స్పేస్ తయారీ హబ్‌గా హైదరాబాద్ ఎదుగుతున్నదని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఏవియేషన్ షోకు ఆతిథ్యమివ్వడం హైదరాబాద్‌కు గర్వకారణమన్నారు. ఏవియేషన్, ఏరోస్పేస్ సెక్టార్లు రాష్ట్రానికి ప్రాధాన్య రంగాలని ఆయన చెప్పారు. హైదరాబాద్ బేగంపేటలో జరుగుతున్న ఏవియేషన్ షోలో భాగంగా వింగ్ ఇండియా ఏవియేషన్ సదస్సును కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫ్లయింగ్ ఫర్ ఆల్ విధానానికి అనుగుణంగా పనిచేస్తున్నామని తెలిపారు. పాత విమానాశ్రయాల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తున్నదని చెప్పారు. గ్రీన్‌ఫీల్డ్, బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టులను అభివృద్ధికి చేస్తున్నామన్నారు. వాటర్ ఎయిరో డ్రోమ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామని వెల్లడించారు. అన్ని జిల్లాల్లో హెలీప్యాడ్ల ఏర్పాటు దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. డ్రోన్ పాలసీతో రాష్ట్ర ప్రభుత్వం తన విజన్‌ను చాటిచెప్పిందన్నారు. హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో వింగ్స్ ఇండియా-2022 ఏవియేషన్ షో సందర్శకులను అలరిస్తోంది. గతేడాది బోయింగ్ విమానాల హంగులను చూసిన నగరవాసులను.... ఈసారి ఎయిర్‌బస్ సొగసులు, ఎంబ్రరర్ రాజసం, ఫైటర్ జెట్ విన్యాసాలు కట్టిపడేస్తున్నాయి. ఆర్మీ హెలికాప్టర్లు, చార్టెడ్ ఫ్లయిట్లు, కమర్షియల్ విమానాలు ఇలా పది వరకు విమానాలు రన్‌వేపై సందర్శకుల కోసం నిలిపి ఉంచారు. విమానాల లోపలి ఫీచర్లు, పనితీరు, బోర్డింగ్ ఎక్స్‌పీరియన్స్‌పై ఎగ్జిబిటర్లు.... సందర్శకులకు వివరిస్తున్నారు. మొదటి రోజు బీ2బీ మీటింగ్స్‌లో భాగంగా ఎయిర్‌బస్, ప్రాట్ అండ్ విట్నీ కంపెనీలు భారత పౌరవిమానయాన శాఖతో.... తమ భాగస్వామ్యం, భవిష్యత్తు ఏవియేషన్ ప్రణాళికలు పంచుకున్నాయి. విమానాల ప్రదర్శనతోపాటు... ఎయిర్‌బస్, ప్రాట్ అండ్ విట్నీ కంపెనీలు భవిష్యత్తు ప్రణాళికలపై కీలక ప్రకటలను వెలువరించాయి. భారత్ తమకు కీలక వ్యాపార భాగస్వామి అని రాబోయే ఇరవై ఏళ్లలో 2 వేల 210 విమానాలను భారత్‌కు అందజేస్తామని ఎయిర్‌బస్ ప్రకటించింది. ప్రముఖ విమాన ఇంజన్ల తయారీ కంపెనీ.... ప్రాట్ అండ్ విట్నీ ఈ ఏడాది ఏప్రిల్ కల్లా బెంగళూరులో తమ క్యాపబిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపింది. క్రమంగా భారత్‌లోని ఇతర నగరాలకు ఈ ఫెసిలిటీని విస్తరిస్తామని పేర్కొంది.ఏవియేషన్ షోలో భాగంగా ఎయిర్ బస్ 350 ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బిజినెస్ డెలిగేషన్, ఎగ్జిబిటర్ల కోసం... ఫస్ట్ ఆఫ్ ఇట్స్ కైండ్ ఫీచర్లను ప్రదర్శించారు. ఏవియేషన్ షోలో భాగంగా సందర్శకుల కోసం వింగ్ కమాండర్ కౌమర్, స్క్వాడ్రన్ లీడర్ అక్షయ్ టీం ఆధ్వర్యంలోని సారంగ్ టీమ్ చేసిన విన్యాసాలు చూపరులను అలరించాయి.

## టెట్‌కు బీఈడీ విద్యార్థులు కూడా అర్హులే

హైదరాబాద్,మార్చి25: టెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కావడంతో ఈయేడు చదువుతున్న విద్యార్థులకు కూడా అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆన్‌లైన్‌లో ఏప్రిల్ 12వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. పేపర్ 1, పేపర్ 2కు కలిసి దరఖాస్తు రుసుంను రూ. 300గా నిర్ణయిం చారు. ఒక పేపర్‌కు దరఖాస్తు చేసుకున్న ఇదే రుసుం వర్తించనుంది. ఆన్‌లైన్‌లో పేమెంట్ చేసేటప్పుడు అభ్యర్థి పేరు, పుట్టిన తేదీ, స్టేట్, మొబైల్ నంబర్ తప్పనిసరి. ఆన్‌లైన్ పేమెంట్‌కు చివరి తేదీ ఏప్రిల్ 11. పేమెంట్ అయిన తర్వాత జర్నల్ నంబర్ వస్తోంది. ఈ నంబర్‌తో ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకో వచ్చు. ఇక బీఈడీ, డీఈడీ చదువుతున్న చివరి సంవత్సరం విద్యార్థులు కూడా టెట్ రాసుకునేందుకు అవకాశం కల్పించారు.



## మెడికల్ కళాశాల పనులు
# వారం రోజుల్లో పూర్తి చేయాలి
### - జిల్లా కలెక్టర్ జి. రవి

**జగిత్యాల మార్చి 25 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లాలో చివరి దశ పెండింగ్ లో ఉన్న మెడికల్ కళాశాల నిర్మాణ పనులు వారం రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులను, ఎంసిహెచ్ ఆసుపత్రి లోని అదనపు పడకల భవన నిర్మాణ పనులను శుక్రవారం అధికారులు, గుత్తేదారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్మాణమవుతున్న మెడికల్ కళాశాల పనుల పురోగతిపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. మెడికల్ కళాశాలలో సివిల్ పనులు, ఎలక్ట్రికల్ పనులు పూర్తి చేసుకున్నామని, ఫర్నిచర్ రావాల్సి ఉందని, అది అందిన వెంటనే పూర్తి స్థాయిలో మెడికల్ కళాశాల సంసిద్ధం చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. మెడికల్ కళాశాలకు అనుసంధానంగా ఎంసిహెచ్ లో అదనపు పడకల భవన నిర్మాణ పనులు పూర్తి సిద్ధంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. జాతీయ మెడికల్ కౌన్సిల్ మొదటి తనిఖీలో జగిత్యాల ఆస్పత్రి, మెడికల్ కళాశాల పనులు చూసి సంతృప్తి వ్యక్తం చేశారని, త్వరలో రెండవ తనిఖీ ఉంటుందని దానికి పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు.మెడికల్ కళాశాలలో లెక్చరర్ గదులు చిన్న చిన్న పనులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని వారం రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, జగిత్యాల ఆర్.డి.ఓ. మాధురి, ఇంజనీరింగ్, మెడికల్ కాలేజి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మోడి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన జనగామ కాంగ్రెస్ శ్రేణులు

**జనగామ మార్చి 25 (ప్రజామంటలు):** టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునితరావు ఆదేశాల మేరకు జనగామ జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం




చేసి ధర్నా చేశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుకు నిరసనగా కాంగ్రెస్ నేతలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చందన రెడ్డి, బచ్చనపేట మండల అధ్యక్షురాలు వేణువందన, జిల్లా కార్యదర్శి పద్మమంజుల కన్నెబొయిన గూడెం మాజీ సర్పంచ్ దరవత్ లక్ష్మి, బుర్ర బాలమణి కుకట్ల సుజాత, జిల్లా నాయకులు ఉడత రవి యాదవ్, జనగామ పట్టణ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, జనగామ మండల అధ్యక్షుడు కొన్నే మహేందర్ రెడ్డి, వడ్లకొండ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కల్యాణి, జిల్లా నాయకులు బడికె కృష్ణ స్వామి, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు జక్కుల వేణుమాధవ్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, జనగామ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు యాసిన్ జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్.ఫయాజ్, మహేశ్వరం శ్రీనివాస్, మజీద్ మీర్జా, సౌడ మహేష్, పులిగిల్లా శివ, బెజడి హరీష్ పాల్గొన్నారు.

## బోయిగూడ బాధితుడు ప్రేమ్ అపోలోకు షిఫ్ట్

**సికింద్రాబాద్ మార్చి 25 (ప్రజామంటలు):** బోయిగూడ ఫైర్ యాక్సిడెంట్ లో



గాయపడి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రేమ్ ను శుక్రవారం గాంధీ ఆసుపత్రి నుంచి కాంచన్ బాగ్ లోని అపోలో డీఆర్డీవో ఆసుపత్రికి షిఫ్ట్ చేశారు. బుధవారం బోయిగూడ స్క్రాప్ గోదాంలో జరిగిన ఫైర్ యాక్సిడెంట్ లో 11 మంది బీహారీలు సజీవదహనం కాగా, ప్రేమ్ ఒక్కడు మాత్రం చాకచక్యంగా కిటికి ఇనుప చువ్వల మధ్య నుంచి దూకి ప్రాణాలను కాపాడుకున్నాడు. అయితే ప్రేమ్ కు గాయాలు కావడంతో వెంటనే గాంధీ ఆసుపత్రి లోని బర్నింగ్ వార్డులో అడ్మిట్ చేసి చికిత్స చేస్తున్నారు. పోస్టుమార్టం సమయంలో డెడ్ బాడీలను గుర్తించేందుకు ప్రేమ్ ను వార్డు నుంచి మార్చురీ కి తీసుకురాగా, ప్రేమ్ కొన్ని బాడీలను ఐడేంటిపై చేశాడు. అయితే ప్రేమ్ కు ఇంకా మెరుగైన చికిత్స ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడంతో అపోలో ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ఇంటర్నల్ బర్నింగ్స్‌ను గుర్తించేందుకు అపోలో ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలు ఉండటంతో అక్కడికి ప్రేమ్ ను తరలించినట్లు తెలిసింది.

**20 శాతం కాలిన గాయాలు**

ప్రేమ్ శరీరంపై 20 శాతం కాలిన గాయాలున్నాయని, ఆరోగ్యం మాత్రం స్టేబుల్ గానే ఉందని గాంధీ వైద్యాధికారులు తెలిపారు. ఇంటర్నల్ బర్నింగ్స్ ను గుర్తించాల్సి ఉందని, ప్రేమ్ బాగానే నడుస్తున్నాడని, మాట్లాడుతున్నాడని పేర్కొన్నారు. కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్తామంటే
అతడిని షిఫ్ట్ చేశామన్నారు.

## జాతీయ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారికి ఘన స్వాగతం

**చిగురుమామిడి మార్చి 25 (ప్రజామంటలు):** జాతీయ బీసీ కమిషన్ మెంబర్





తల్లోజు ఆచారి కి చిగురుమామిడి మండల విశ్వబ్రాహ్మణ కమిటీ అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో సన్మానం చేసి విశ్వకర్మల సమస్యలు వారి హక్కులకై వారి అభివృద్ధికై కేంద్ర మరియు రాష్ట్ర స్థాయిలో పాటుపడాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలోజు సంతోష్, అనుపోజు బాలకృష్ణమాచారి, పోలోజు వెంకటరాజం, రావుల వేణు, బాలకృష్ణ, సత్యనారాయణ, రాజేందర్, సదానందం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్య సాధనలో ముందుండాలి

### పీవీ రెండో కుమార్తె సరస్వతి

**భీమదేవరపల్లి మార్చి 25 (ప్రజామంటలు):** విద్యార్థులు లక్ష్య సాధనతో ముందుకు సాగితే మెరుగైన ఫలితాలను సాధించవచ్చని మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ రెండో కుమార్తె డా. సరస్వతి కల్వకోట (యుయస్ఏ) అభిప్రాయపడ్డారు. శుక్రవారం వంగర డా. పీవీ రంగారావు గురుకుల పాఠశాల, కళాశాలను సందర్శించి విద్యార్థుల స్థితిగతులపై ఆరాతీశారు. విద్యార్థులలో చిన్నతనంలోనే తాము ఏదో కావాలనే తపన వుంటుందని దానికి అనుగుణంగా లక్ష్యసాధన జరుగాలని కోరారు. ఈ సందర్భంగా తన బాల్య విద్య వంగరలో కొనసాగిందని డాక్టర్ కావాలనే పట్టుదల వుండేదని దానికి తగ్గట్టుగా చదివి కాకతీయ వైద్యకళాశాలలో 1965 లో వైద్యవిద్య అభ్యసించి వంగరలో మొట్టమొదటి డాక్టరుగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాని తెలిపారు. డాక్టర్ రంగారావు విద్యాధికుడిగా అందరికి తెలుసునని అయన మానస పుత్రిక గురుకుల పాఠశాల, గత ఇరవై ఏడు సంవత్సరాల కాలంలో అనేకమంది విద్యార్థినులను తీర్చిదిద్దిన మహత్తర వేదికగా అభివర్ణించారు. పీవీ కుమారుడు వంగర పీవీ మ్యూజియం ఏర్పాటులో కీలకపాత్ర పోషిస్తున్న పీవీ ప్రభాకర్ రావు గురుకుల పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థిని తమ కుటుంబ సభ్యుల్లా చూస్తామని, వారి సాధక బాధకాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని తెలిపారు. పాఠశాల కళాశాలగా ఉన్నతీకరించబడి వందలాది విద్యార్థినులకు సరస్వతి నిలయంగా మారడం గొప్ప విషయమని తెలిపారు. 1971 లో నాటి ముఖ్యమంత్రి పీవీ నరసింహారావు నల్లొండ జిల్లా సర్వేల్ లో పేద విద్యార్థులకు ఉచితంగా విద్యకొరకై ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేసిన సంగతి గుర్తు చేశారు. చదువుతో సాహితీ సాంస్కృతిక రంగంలో ప్రతిభా పాటవాలు వెలికి తీసేందుకు పోటీలు నిర్వహించాలని ఈ విషయంలో తమ సహకారం వుంటుందని తెలిపారు. పీవీ సోదరుని కుమారుడు పీవీ మదన్ మోహన్ ఉత్తమ ఫలితాలతో పాఠశాల రాష్ట్ర స్థాయిలో ముందుండం గర్వకారణంగా వుందని తెలిపారు. స్వర్గీయ డా. రంగారావు అన్ని హంగులతో పాఠశాల వ్యవస్థ వుండాలనే



సంకల్పంతో తనకున్న భూమిని విరాళంగా అందించిన మహానేతగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పీవీ ప్రభాకర్ రావు కుమార్తె దివ్య పూర్వ విద్యార్థుల తల్లిదండ్రుల తరఫున శ్రీరామోజు మొండయ్య, మాజీ సర్పంచ్ డైరెక్టర్ వెంకటరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రమేశ్ ఒల్లాల, ప్రిన్సిపాల్ సురేఖ సిబ్బంది భార్గవి, ధర్మ, అఫ్రిన్ సుల్తాన, సుచిత్ర, మహేశ్, సుధాకర్, పెరమాల్ల రవి పాల్గొన్నారు. అంతకుముందు అతిథులు స్వర్గీయ పీవీ సత్యమ్మ నరసింహారావు, డా. రంగారావు చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ అనుభవాలను వివరించారు.

## గిరిజన రిజర్వేషన్ పెంపుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆడుతున్న నాటకంలో గిరిజనులు బలి

**జనగామ మార్చి 25 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని చౌరస్తాలో తెలంగాణ రాష్ట్రంలో జనాభా నిష్పత్తి ప్రకారం 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు జ్ఞానోదయం కల్పించాలని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, మూడ్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో గత ఎనిమిదేళ్లలో గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం 10 శాతానికి రిజర్వేషన్ పెంచాల్సి ఉండగా పెంచకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాటకాలాడుతూ గిరిజనులను తీవ్రంగా మోసం మోసం చేశాయని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ముస్లిం బిల్లుతో గిరిజన రిజర్వేషన్ బిల్లును టిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన ఫలితంగా కేంద్ర ప్రభుత్వం బిల్లును పట్టించుకోకుండా రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని బిజెపి నాయకులు మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు.టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గిరిజనులకు 10% రిజర్వేషన్ పెంచుతామని హామీ ఇచ్చిందని, 50 శాతానికి మించి రిజర్వేషన్ పెంచుకోవడానికి రాష్ట్రాలకు అధికారం లేదని సుప్రీంకోర్టు తీర్పు ఉన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా పోరాటం చేసి సాధించడంలో తీవ్రంగా విఫలమైందని అన్నారు.

అసెంబ్లీ తీర్మానం పంపిన అప్పుడే చేసి ఉంటే ఈ పాటికి గిరిజన రిజర్వేషన్ సాకారం అయ్యేదని అన్నారు. రాష్ట్ర అసెంబ్లీ చేసిన గిరిజన రిజర్వేషన్ తీర్మానమే రాలేదని సాక్షాత్తు పార్లమెంట్లో గిరిజన మంత్రి ప్రకటించడం బిజెపి ప్రభుత్వం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు రమావత్ మీట్యా నాయక్, జిల్లా కార్యదర్శి భూక్య చందు నాయక్, ఉపాధ్యక్షుడు తేజావత్ గణేష్ నాయక్ పాల్గొన్నారు.

## ఎన్.ఎస్.వి. డిగ్రీ కళాశాలలో విదేశాల్లో విద్యకు వెళ్లే వారికి అవగాహన

**జగిత్యాల మార్చ్ 25 (ప్రజామంటలు):** ఎన్ఎస్వి డిగ్రీ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు సాహితీ ఓవర్సీస్ కన్సల్టెన్సీ వారు ప్రత్యేకంగా డిగ్రీ పూర్తిచేసి విదేశాల్లో విద్య కై ఎదురుచూస్తున్న విద్యార్థులకు ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ



ద్వారా వారికి కావలసిన మెలుకువలు నేర్పిస్తూ, వీసా ప్రాసెసింగ్‌తో పాటు యు.కె., కెనడా, యుఎస్ఎ న్యూజిలాండ్, ఇటలీ లాంటి దేశాలలో ఉన్నత విద్య కై వెళ్లాలంటే ఎలాంటి ఎంట్రన్స్ రాయాలి అనే అంశాలతో పాటుగా ఇంతకుముందు ఎవరైనా విదేశీ విద్యను అందిపుచ్చుకోవాలంటే హైదరాబాదు లాంటి నగరాలకు వెళ్లి కన్సల్టెన్సీ ని కనుక్కొని వెళ్లాల్సి వస్తుండెది కానీ ఇప్పుడు మన జగిత్యాలలో సాహితీ ఓవర్సీస్ కన్సల్టెన్సీ పాత బస్టాండ్ సమీపంలో స్థాపించి మన జగిత్యాల జిల్లాలో ఇంజనీరింగ్ మరియు డిగ్రీ విద్య పూర్తి చేసిన విద్యార్థులకు విదేశీ విద్యను అందించాలి అనే లక్ష్యంతో స్థాపించి వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని సాహితీ ఓవర్సీస్ కన్సల్టెన్సీ నిర్వాహకులు అనిల్ కుమార్ రెడ్డి మరియు ప్రవీణ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎన్ఎస్వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గోపు మునిందర్ రెడ్డి రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా మునిందర్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల లాంటి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విదేశీ విద్యను అందించాలనే లక్ష్యంతో స్థాపించిన సాహితీ ఓవర్సీస్ కన్సల్టెన్సీ వారికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ మన ప్రాంతంలో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు ఎల్లవేళలా వారి వెంట ఉండి ఎక్కువ మంది విద్యార్థుల కు విదేశీ విద్యను అందరికీ అందేలా చూడాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో సాహితీ ఓవర్సీస్ కన్సల్టెన్సీ నిర్వాహకులు అనిల్ కుమార్ రెడ్డి మరియు ఎన్ఎస్వి విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## అనుభవమున్న వ్యాపారాలతోనే రాణింపు

### - కలెక్టర్ శివలింగయ్య

**జనగామ మార్చి 25 (ప్రజామంటలు):** దళిత బంధు పథకం క్రింద లబ్ధిదారులు అనుభవమున్న వ్యాపారాలు చేపడితేనే రాణిస్తారని జిల్లా కలెక్టర్ శివలింగయ్య తెలిపారు. శుక్రవారం



కలెక్టర్ కార్యాలయంలో దళిత బంధు పథకంకు ఎంపికైన లబ్ధిదారులతో, అధికారులతో ఒకరోజు దళిత బంధు అవగాహన శిక్షణ సదస్సు ఏర్పాటు చేసి నేరుగా లబ్ధిదారులతో సమీక్ష జరిపారు. లబ్ధిదారులతో దళిత పథకం క్రింద చేపడుతున్న పథకాల ఏర్పాటులో వారికున్న అవగాహన అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... దళితబంధు పథకం బృహత్తరమైనదని, దళితుల జీవన శైలి మార్పుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైనదని, దళితుల జీవితాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు, ఆయా నిరుపేద కుటుంబాల ఎదుగుదలకు, జీవన ప్రమాణాలను పెంచేందుకు కృషి చేస్తున్నందున ప్రతి ఒక్క లబ్ధిదారుడు పట్టుదలతో శ్రమించి విజయం సొంతం చేసుకోవాలన్నారు. తోటివారికి ఆదర్శంగా నిలవాలన్నారు. పౌల్ట్రీ, పాడిపరిశ్రమలలో కుటుంబ సభ్యులందరూ కష్టించి పనిచేస్తేనే ఎదుగుదల సాధ్యం అవుతుందన్నారు. అదే విధంగా పౌల్ట్రీ లో కోళ్ల పెంపకంతో పాటు చికెన్ సెంటర్ లు కూడా నిర్వహించ గలిగితే లాభాలు గడించవచ్చన్నారు. దళిత బంధు పథకం ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లబ్దిదారులతో ఆయా పథకాలపై చర్చించి పాడి, కోళ్ల పరిశ్రమలకు ముందుగా షెడ్ ల నిర్మాణాలు చేపట్టాలన్నారు. టెంట్ హౌస్, సూపర్ మార్కెట్, సెల్ షాప్‌లను గుర్తించి బోర్డ్ ఏర్పాటు చేసుకోవా లన్నారు. లబ్ధిదారులు పథకాల ఏర్పాటులో పాడి పశువులు, గొర్రెలు, మేకలు, అధికారుల సలహాతో ఉమ్మడిగా కొనుగోలు చేస్తే ఖర్చు తగ్గుతుందని, నాణ్యమైనవి లభిస్తాయన్నారు.

ఈ అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్లు భాస్కర రావు అబ్దుల్ హమీద్ జిల్లా అధికారులు పాలకుర్తి నియోజకవర్గం లోని కొడకండ్ల పాలకుర్తి దేవరుప్పల మండలాలకు చెందిన 50 మంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన యువకులు

**కథలాపూర్ మార్చి 25 (ప్రజామంటలు):** మెట్పల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నందిత అనే మహిళకు అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరం ఉండడంతో విషయం తెలుసుకున్న సిరికొండ గ్రామానికి చెందిన చందనగిరి రాజేష్, ముంజ నాగరాజులు వెంటనే స్పందించి రక్తదానం చేశారు. అత్యవసర సమయంలో రక్తదానం చేసిన రాజేష్, నాగరాజులను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, యువజన సంఘాల సభ్యులు, పేషంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.



కరెంట్ చార్జీల పెంపుపై కరీంనగర్‌లో బీజేపీ శ్రేణుల ధర్నా

## పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా విజిలెన్స్ అధికారి

**ఇబ్రహీంపట్నం మార్చి 26 (ప్రజామంటలు):** మండలంలోని వర్షకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా విజిలెన్స్ అధికారి చిన్నయ్య. పాఠశాల పరిసరాలు, తరగతి గదులు పరిశుభ్రంగా వుండడం పట్ల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాసరెడ్డి నీ అభినందించారు. ఆయన విద్యార్థుల తో మాట్లాడుతూ తరగతి గదులు, పాఠశాల పరిసరాలు శుభ్రంగా వుంచుకున్నట్లే మీ ఇల్లు, వార్డులు శుభ్రంగా వుంచడం ద్వారా గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా ఉండటానికి మీరు, మీ తల్లిదండ్రులను



చైతన్య పరచాలని విద్యార్థులకు తెలిపారు. గ్రామంలో స్వచ్ఛ వార్డ్ లను ఎంపిక చేసి బహుమతులు ఇవ్వాలని ఈ సందర్భంగా సర్పంచ్ కు సూచించారు. ఆయన వెంట సర్పంచ్ శ్యామల తుకారాం, ఉప సర్పంచ్ మంగిలి పెల్లి లక్ష్మణ్, ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాకేష్ లు పాల్గొన్నారు.

## వలస కార్మికులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

### మంత్రిని తలసాని కలిసిన బీహార్ కార్మికులు

**సికింద్రాబాద్ మార్చి 25 (ప్రజామంటలు):** వలస కార్మికులకు ఎల్లవేళలా తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస



యాదవ్ స్పష్టం చేశారు. బోయిగూడ ఫైర్ యాక్సిడెంట్ లో సజీవసమాధి అయిన బీహార్ కార్మికుల స్నేహితులు, సిటీలో పలుచోట్ల పనిచేస్తున్న బీహారీలు మంత్రి తలసానిని కలిసి సకాలంలో డెడ్ బాడీలను సొంత గ్రామాలకు చేర్చడంతో పాటు నష్టపరిహారం ఇచ్చినందుకు వారు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా మంత్రి వారిని ఉద్దేశించి మాట్లాడుతూ...కరోనా పాండమిక్ లో కూడ ప్రభుత్వం వలస కార్మికులకు ఉచిత వసతి కల్పించి, వారి బాగోగులను చూసిందన్నారు. బోయిగూడ ఘటనలో చనిపోయిన వారి డెడ్ బాడీలను ప్రత్యేక విమానం ద్వారా వారి స్వగ్రామానికి చేర్చామని, సీఎం కేసీఆర్ ప్రకటించిన రూ. 5 లక్షల ఎక్స్గ్రేషియా కూడ బాధిత కుటుంబాలకు అందచేశామని మంత్రి పేర్కొన్నారు. ఏ సమస్య వచ్చిన వలస కార్మికులు తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి తెలిపారు.

## ఎస్.ఈ. ని సన్మానించిన ప్రొబేషనరీ సబ్ ఇంజనీర్లు

**జగిత్యాల మార్చి 25 (ప్రజామంటలు):** నూతనంగా నియమించబడి విజయవంతంగా 2 సంవత్సరాలు ప్రొబేషన్ పీరియడ్ ను పూర్తి చేసుకున్న సందర్భముగా, శుక్రవారం సబ్ ఇంజినీర్లు అందరూ కలిసి విద్యుత్ ప్రగతి భవన్ నందు సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్, జగిత్యాల టి.



వేణుమాధవ్ ని కలిసి సన్మానించడం జరిగినది. ఇందులో భాగంగా ఎస్ఈ మాట్లాడుతూ.... సబ్ ఇంజనీర్ ల ను అందరిని అభినందిస్తూ, నిరంతర విద్యుత్ అందించడమే ధ్యేయంగా, మంచిగా వినియోగదారులందరికి సేవలు అందజేయాలని మరియు సంస్థ కోసం రెవిన్యూ వసూలు పెంచడం కోసం అన్ని రకాల బిల్ నిలిపివేయబడిన సర్వీసులను పరిశీలించి క్రమబద్ధీకరించాలని మరియు పాత బకాయిలను వసూలు చేయాలనీ, అలాగే అంతర్గత సామర్థ్యము పెంపొందించుకోవాలని. మరియు మన సంస్థ కోసం మనం కస్టపడి పని చేయాలనీ సందేశం ఇచ్చారు. ఈ సందర్భముగా రాజ్ కుమార్ సబ్-ఇంజనీర్ మేడిపల్లి వెస్ట్ గూగుల్ మ్యాప్ ధ్వారా సులభముగా ట్రాన్స్ఫార్మర్లు ఉండే ప్రాంతాలను గుర్తించే విధానాన్ని కనుగొన్నదానికి ప్రశంసించారు.

## విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని బిజెపి నిరసన, ర్యాలీ

**జనగామ మార్చి 25 (ప్రజామంటలు):** భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో పెరిగిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని జనగామ ఆర్టిసి చౌరస్తా నుండి రైల్వే స్టేషన్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, బిజెపి రాష్ట్ర నాయకురాలు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గాడిపల్లి ప్రేమలత రెడ్డి మాట్లాడుతూ... విద్యుత్ ఛార్జీలు పెంచడం వలన ప్రజలపై ఆరు వేల కోట్ల రూపాయలు భారం పడుతుందని, విద్యుత్ ఛార్జీలు పెంచే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేష్, శివరాజ్ యాదవ్, కర్ర శ్రీనివాస్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు మాదాసు వెంకటేష్, వెంగళ రావు, మున్సిపల్ కౌన్సిలర్, రాష్ట్ర నాయకులు




మహంకాళి హరిశ్చంద్ర గుప్తా, జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ రాజశేఖర్, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు దేవర ఎల్లయ్య, పెరమండ్ల వెంకటేష్ , కొంతం శ్రీనివాస్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సొమిడి వెంకటరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గుజ్జుల నారాయణ, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు మహిపాల్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రామ్ కోటి నాయక్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు ముక్క స్వామి, కృష్ణ వెంకటేష్, శ్రీకాంత్, దిలీప్, నవీన్ రెడ్డి, ఉపేందర్, ఆవుల శ్రీను, రాజు నాయక్, సంపత్, సద్ది సోమిరెడ్డి, సురేష్ పాల్గొన్నారు.



### అంగన్వాడీ కేంద్రంలో

# గర్భిణీలకు శ్రీమంతాలు

**జగిత్యాల రూరల్ మార్చి 25 (ప్రజామంటలు):** పోషక విలువలతో కూడిన పౌష్ఠిక ఆహారాన్ని గర్భిణీ స్త్రీలు తీసుకోవాలి అని ఐసిడిఎస్ సూపర్ వైజర్ జానకి అన్నారు. శుక్రవారం అనంతారం గ్రామంలో అంగన్వాడి టీచర్స్ అధ్వర్యంలో ప్రాథమికోన్నత పాఠశాల అవరణలో గర్భిణీ స్త్రీలకు సిమంతా లు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్య అతథులుగా గ్రామ సర్పంచ్ జలెందర్, ఎంపిటిసి జమున, సూపర్ వైజర్ జానకి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మహిళలు గర్భినితో ఉన్నప్పుడు సహజ పోషక విలువలు కలిగిన అకు కూరలు, కూరగాయలు, గ్రుడ్లు, పాలు లాంటి పౌష్ఠికాహారం తీసుకోవడంతో తల్లి, శిశువు ఆరోగ్యంగా ఉంటారు అని సూచించారు. ఈ కార్యక్రమం లో గ్రామ ఉప సర్పంచ్ మహేష్, కార్యదర్శి, అంగన్వాడీ టీచర్లు పద్మ, నర్సమ్మ, గర్భిణీ స్త్రీలు, మహిళలు, అంగన్వాడీ ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ -2022లో జాతీయ స్థాయిలో రెండో స్థానంలో కోరుట్ల

**కోరుట్ల మార్చి 25 (ప్రజామంటలు):** స్వచ్ఛ సర్వేక్షన్ 2022 లో దేశంలోని 4800 పట్టణాలతో పాటు కోరుట్ల పురపాలక సంఘం కూడా పోటీలో పాల్గొనగా, దీనిలో 50 వేల నుంచి లక్ష జనాభా కలిగిన పట్టణాలలో కోరుట్ల పట్టణం సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో దేశంలోనే రెండవ స్థానంలో ఉంది. ఇది మనం గర్వపడే విషయమని మున్సిపల్ కమిషనర్ అయాజ్ అన్నారు. పట్టణంలోని ప్రజలందరూ తమ వంతు బాధ్యతగా మీ మొబైల్ లోని ప్లే స్టోర్ నుండి ఎస్ ఎస్ 2022 డౌన్లోడ్ చేసుకొని మీ అమూల్యమైన సిటిజన్ ఫీడ్ బ్యాక్‌ను తెలిపి, కోరుట్ల పట్టణాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపే విధంగా కృషి చేయాలని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ అయాజ్ కోరారు.



## నెల్లుట్ల చెరువు శిఖంలో రెవెన్యూ అధికారుల అండదండలతో అక్రమ కట్టడాలు

**జనగామ మార్చి 25 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో రోడ్డు పక్కన ఉన్న నెల్లుట్ల చెరువు శిఖంలో రెవెన్యూ



అధికారుల అండదండలతో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనక రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. శుక్రవారం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నెల్లుట్ల చెరువు శిఖంలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న కట్టడాలను సందర్శించి పరిశీలించిన సందర్భంగా కనుక రెడ్డి మాట్లాడుతూ.... చెరువు శిఖంలో అక్రమ నిర్మాణాలను చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నా పట్టించుకోకపోవడం సరైంది కాదని అన్నారు.

అధికారులు స్పందించి అక్రమ కట్టడాలపై అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుంటే సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి గుడిసెలు వేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, బోట్ల శేఖర్, సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు ఎండి దస్తగిరి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్, సిపిఎం లింగాల ఘనపురం మండల నాయకులు తోటి దేవదానం, మబ్బు ఉప్పలయ్య, పి. కనకాచారి, మేడ ఆనందం పాల్గొన్నారు.

## ప్రజలపై భారాలు, మోపుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

### సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవ రెడ్డి

**కరీంనగర్ మార్చి 25 (ప్రజామంటలు):** కరీంనగర్ పట్టణం కోతిరాంపూర్ లోని ముకుంద లాల్ మిశ్రా భవన్ లో సీపీఎం కరీంనగర్ పట్టణ జనరల్ బాడీ సమావేశం జి.రాజేశం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా హాజరైన న సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కురీ వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ... కేంద్రంలో



అధికారంలో ఉన్న బిజెపి డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలు రోజు రోజుకు పెంచుతూ పేద సామాన్య మధ్యతరగతి ప్రజలపై తీవ్ర భారాలు మోపుతుందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం తాను ఏమీ తక్కువ కాదు అన్నట్లుగా ఆర్టీసీ,విద్యుత్ చార్జీలు, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచుతూ ప్రజల రక్తం తాగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి, గుడికందుల సత్యం, జిల్లా కమిటీ సభ్యులు యు. శ్రీనివాస్, ఎడ్ల రమేష్, ఎస్. రజినీకాంత్, నరేష్, పూజ, నాయకులు తిరుపతి, కొంపల్లి సాగర్, పుల్లెల మల్లయ్య, పున్నం రవి, శారద, లక్ష్మి, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ రవాణా, బాల్య వివాహాల నిర్మూలనకై

# ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలి

### బాల్య వివాహాలకు ప్రభుత్వ పథకాలు వర్తించవు

**గొల్లపల్లి మార్చి 25 (ప్రజామంటలు):** పట్టణంలోని మల్లన్నపేట గ్రామంలోని తుర్కాస్ వాడలో చైల్డ్ లైన్ 1098 జగిత్యాల్ వారి ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. చైల్డ్ లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ కడారి శ్రావణ్ మాట్లాడుతూ.... బాలికలపై లైంగిక వేధింపులు, అక్రమ రవాణా బాల్య వివాహాలు బాల కార్మిక నిర్మూలనకై ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని సూచించారు. పిల్లలకు వారి హక్కుల గురించి వివరించడం జరిగింది పిల్లల హక్కులకు భంగం వాటిల్లితే ఈ



ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 1098కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జాతీయస్థాయిలో 24 గంటలు ఉచిత ఫోన్ సౌకర్యం మరియు అవుటర్ సేవా సౌకర్యాలు కల్పిస్తుంది. 0 నుండి 18 సంవత్సరాల బాలబాలికలకు రక్షణ మరియు సంరక్షణ అవసరమున్న పిల్లల కొరకు 24 గంటలు పని చేస్తుంది అని చెప్పడం జరిగింది. గ్రామ సర్పంచ్ సిద్దెంకి మల్లారెడ్డి



మాట్లాడుతూ... బాల్య వివాహాలను అరికట్టడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగింది. వివాహ వయస్సు నిండిన తర్వాత పెళ్లి చేసుకుంటే ఈ సంక్షేమ పథకాలు వర్తిస్తాయి. తక్కువ వయస్సు ఉన్న వారికి వివాహం చేసుకున్నట్లయితే ఈ సంక్షేమ పథకాలు లబ్ది పొందే లేకపోతున్నారు. కావున వివాహ వయస్సు నిండిన తర్వాత పెళ్లి చేసుకోవాలని తెలిపారు. ఎంపిటీసి గోసుకుల రాజన్న మాట్లాడుతూ... బడి బయట తిరుగుతున్న పిల్లలు హాస్టల్ వసతి అవసరం ఉన్న బాల బాలికలు ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు తెలపాలని సూచించారు అనంతరం చైల్డ్ లైన్ 1098 పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బెర కిషోర్ అంగన్వాడీ టీచర్ సుశీల, ఆశ వర్కర్ జమున, సయాధ్, చైల్డ్ లైన్ సిబ్బంది రాజేశం, ఆరుట్ల రజిత, కాలని పెద్దలు, యువకులు, పిల్లలు పాల్గొన్నారు.

# జనావాసాల్లో స్క్రాప్ గోదాములా..?

## హ్యూమన్ రైట్స్ కమిషన్ ఛైర్మన్ చంద్రయ్య విస్మయం

### బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**సికింద్రాబాద్ మార్చి 25 (ప్రజామంటలు):** జనావాసాల్లో స్క్రాప్ గోదాం లకు అనుమతి ఇవ్వడం సరికాదని, సంబంధిత స్థానిక అధికారుల తప్పిదాల వలనే 11 మంది అమాయక బీహారీ కార్మికులు ఫైర్ యాక్సిడెంట్ లో సజీవ సమాధి అయ్యారని, రాష్ట్ర



బోయిగూడ ప్రమాదం జరిగిన గోదాంను పరిశీలిస్తున్న జస్టిస్ చంద్రయ్య

మావన హక్కుల కమిషన్ ఛైర్మన్ జస్టిస్ చంద్రయ్య అభిప్రాయ పడ్డారు. బోయిగూడలో ఫైర్ యాక్సిడెంట్ జరిగిన ప్రదేశాన్ని ఆయన శుక్రవారం సందర్శించి, ప్రమాదానికి సంబంధించిన వివరాలను స్థానిక పోలీస్, అగ్నిమాపక, రెవిన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా జస్టిస్ చంద్రయ్య మాట్లాడుతూ...ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి సిటీలో అనుమతుల్లేని స్క్రాప్ గోదాములపై చర్యలు తీసుకొని, వాటిని పూర్తిగా సీజ్ చేయాలని సూచించారు. మృతుల కుటుంబాలకు ప్రకటించిన ఎక్స్‌గ్రేషియాను ఆలస్యం చేయకుండా ప్రభుత్వం వెంటనే వారికి అందచేయాలని కోరారు. ఇలాంటి విషాద ఘటనలు భవిష్యత్ లో పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ శాఖల సిబ్బందిని అలర్ట్ చేయాలని కోరారు. అగ్నిప్రమాద ఘటనపై విచారణ సాగుతోందని, త్వరలోనే ఘటనకు కారణాలు వెల్లడవుతాయన్నారు. ఆయన వెంట సికింద్రాబాద్ ఆర్డీవో వసంత కుమారి, తహశీల్దార్ బాల శంకర్, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ లు ఉన్నారు.

**గోదాంను పరిశీలించిన ఏపీ ఫైర్ డీజీ**

బోయిగూడ అగ్నిప్రమాద ఘటన ప్రాంతాన్ని ఆంధ్రప్రదేశ్ ఫైర్ సేఫ్టీ డిపార్ట్మెంట్ డీజీ మాదిరెడ్డి ప్రతాప్ శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా అగ్నిప్రమాద తీరును ఆయన స్థానిక అధికారులు, పోలీసులను అడిగి తెలుసుకున్నారు.

## కేంద్రం ధాన్యం సేకరించే వరకు ఎంతటి పోరాటానికైనా సిద్ధం

### జెడ్పీ చెర్మన్ సంపత్ రెడ్డి

**చిల్పూర్ మార్చి 25 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ముందు టిఆర్ఎస్ పార్టీ అధినేత, సిఎం కేసిఆర్ పిలుపు మేరకు టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ నాయక్



ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమంలో నల్ల జెండాలతో నిరసన చేపట్టిన జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ %ఽ% టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ పాగాల సంపత్ రెడ్డి. జెడ్పీ చైర్మన్ %ఽ% టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.... రైతులకు రాజ్యాంగ రక్షణ కల్పించాలి. పంజాబ్, హర్యానాలో రాష్ట్రాల్లో ఏ విధంగా అయితే పూర్తి స్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారో అదే మాదిరిగానే తెలంగాణలో కూడా ధాన్యాన్ని సేకరించాలి. రైతు బంధు పథకం ద్వారా రైతులకు ఎకరానికి పదివేలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం. దేశ మంతా ఒకే రకమైన ధాన్య సేకరణ విధానం ఉండాలి, కేంద్ర ప్రభుత్వం పండిన ధాన్యాన్ని గనక పూర్తిగా సేకరించకపోతే సాగు రంగంపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటుంది.

**దేశానికే అన్నం పెడుతున్న రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం.**

బీజేపీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే యాసంగి లో పండించిన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చెయ్యాలి. ఈ కార్యక్రమంలో మండల రైతు కోఆర్డినేటర్ జనగాం యాదగిరి, స్థానిక సర్పంచ్ రాజ్ కుమార్, మండల మహిళా అధ్యక్షురాలు శ్రీరాముల రజిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజన్ బాబు, రంగు హరీష్, నాయకులు వెంకట్ స్వామి, మారబోయిన ఎల్లయ్య, రవీందర్ రెడ్డి, పుట్ట అజని, రంగు రవి, కనకయ్య, గాలి ప్రవిణ్, రవిచంద్ర, మహిళ నాయకురాలు రజిత మరియు పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఇతర ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, రైతులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కబ్జా కోరల్లో... "కోరుట్ల కోట బురుజు, కోనేరు"

**కోరుట్ల మార్చ్ 25 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని కాల్వ గడ్డ ప్రాంతంలో పురాతన వైభవానికి సజీవ సాక్ష్యంగా నిలిచిన కోట బురుజులు కబ్జా కోరల్లో చిక్కాయి ఆలనా పాలనా కరువై శిధిలావస్థకు చేరి దీని భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. వర్తక వాణిజ్య రంగాలతో పాటు కాగితపు పరిశ్రమకు ప్రసిద్ధి గాంచిన కోరుట్లకు చారిత్రక నేపథ్యం ఉన్నది కాకాని చాళుక్యులు ఈ పట్టణాన్ని కేంద్రంగా చేసుకొని పాలించారని ప్రతీతి పూర్వం కొరవట్టు అనే తెగకు చెందిన కొందరు మునులు ఈ ప్రాంతంలో ఉండేవారని వారు నివాసం ఉన్నందునే ఈ పట్టణానికి కొరవట్టు అనే పేరు వచ్చిందని కాలక్రమేణా కోరుట్లగా మారిందని చరిత్ర కారుల విశ్లేషణ. వేల ఏళ్ల క్రితమే ఇక్కడ జైనుల హయాంలో ఆలయం నిర్మించినట్లు శిలాశాసనాల ద్వారా తెలుస్తున్నది. ఇక్కడి జైన ఆలయాన్ని



మహాదేవ స్వామి ఆలయంగా మార్చినట్లు ఆధారాలున్నాయి. అదే సమయంలో జైనులు నిర్మించినట్లుగా చెప్పుకునే ఐదు కోట బురుజులు ఇప్పటికి కోరుట్ల చారిత్రక చిహ్నాలుగా విరాజిల్లుతున్నాయి. ప్రస్తుతం కోట గోడల చుట్టూ ఉన్న పెద్ద ప్రహరీ కందకం కనబడకుండా పోయాయి పక్కనే రాతి నగిషీలతో కళాత్మకంగా నిర్మించిన పురాతన కోనేరు చెత్త కుప్పలకు నిలయమయింది. రాజరిక వ్యవస్థకు చెరగని స్మృతులు గా నిలిచిన ఐదు బురుజులు కళావిహీనంగా దర్శనమిస్తుండగా, భూగర్భంలో రాతి నగిషీ దిమ్మె లతో నిర్మించిన కోనేరు రాజసాన్ని కోల్పోయింది దీనికి సంబంధించిన స్థలం కబ్జాదారుల పాలవుతున్న పురావస్తుశాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కబ్జాలపై పలుమార్లు ఫిర్యాదులు చేసిన స్పందన లేదని పలువురు పేర్కొంటున్నారు. కోట బురుజుల గురించి గతంలో ఎన్నో ఆందోళనలు చేపట్టిన మున్సిపల్ అధికారులు గాని, పురావస్తు శాఖ అధికారులు గాని పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.







01
పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

రుద్రంగి మార్చి 25 (ప్రజామంటలు): రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలో ఇందిరా చౌక్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ కరెంటు చార్జీలను తగ్గించాలని ధర్నా కార్యక్రమం చేపట్టి ఆటోను త్రాళ్ళ తో లాగి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిసిసి కార్యదర్శి చెలుకల తిరుపతి, మండల అధ్యక్షుడు బైరి గంగమల్లయ్య మాట్లాడుతూ.... వెంటనే పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, కరెంటు చార్జీల ధరలను వెంటనే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత ఇలా పెంచడం సరైనది కాదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సిలిండర్ ధర 400 రూపాయలు ఉంటే ఇప్పుడు బిజెపి ప్రభుత్వం రూ. 1050 సిలిండర్ ధర పెంచడం సామాన్య ప్రజలపై భారం మోపడం సరైనది కాదని ఆయన అన్నారు వెంటనే ధరలను తగ్గించాలని లేనియెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తర్రె మనోహర్, గండి నారాయణ,పిడుగు లచ్చిరెడ్డి, పల్లి గంగాధర్, గంధం మనోజ్, గుగ్గిళ్ల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## రసమయికి వందల కోట్ల ఆస్తులు ఎక్కడి నుండి వచ్చాయి

### - ఎలుకపల్లి సంపత్

**మనకొండూర్ మార్చి25 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన టిఆర్ఎస్ గుండాల్లారా ఖబడ్దార్ అని జిల్లా అధికార ప్రతినిధి ఎలుకపల్లి సంపత్ మండిపడ్డారు.



నిన్న టిఆర్ఎస్ మండల నాయకులు అని చెప్పుకునే కొంతమంది నాయకులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురించి విమర్శించే అర్హత అధికారం మీకు లేదని తెలుసుకోండి. తిమ్మాపూర్ మండలంలో కొంతమంది టిఆర్ఎస్ కార్యకర్తలు, రసమయి బాలకిషన్ మనుషులు ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడుతున్నారు. మరొక్కసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి పరిస్థితి వస్తుందని తెలియజేసారు. గోసి, గొంగడి తో వచ్చిన రసమయి బాలకిషన్ కు వందల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయో తెలుసుకోండి ముందు. మా సహనాన్ని పరీక్షిస్తున్నారు. గుర్తుపెట్టుకోండి ఇది సరికాదని మీరు ఆలోచించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎలకపల్లి సంపత్, జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు రెడ్డి గాని రాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిన్నబోయిన రవి, బిసి సెల్ మండలాధ్యక్షులు సంఘం శ్రీనివాస్, తిమ్మాపూర్ రేణికుంట గొల్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్ల కిరణ్ ఎలక రాజు జంగా రామకృష్ణారెడ్డి మరియు యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వరాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానానికి 30.82లక్షల ఆదాయం

**ధర్మపురి మార్చి 25 (ప్రజా మంటలు):** ధర్మపురి క్షేత్రస్థ శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి మార్చి 9 నుండి మార్చి 25 వరకు 16 రోజులకు సంబంధించి వివిధ ఆలయాల సంబంధిత హుండీలను శుక్ర వారం విప్పి లెక్కింపగా, వాటి ద్వారా 30,82,498 రూపాయల ఆదాయం సమకూరింది. అలాగే 44 గ్రాముల మిశ్రమ బంగారంబీ 7 కిలోల 200 గ్రాముల మిశ్రమ వెండి, 104 విదేశీ కరెన్సీ నోట్లు లభించినట్లు దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ వివరించారు. కార్యక్రమములో దేవస్థాన కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ గారు, ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తెమ్మ, రెనవేషన్ కమిటీ సభ్యులు ఇందారపు రామయ్య, జైన రాజమౌళి, వేముల నరేష్ శ్రీ వీరవేని కొమురయ్య, సంగెం సురేష్ గునిశెట్టి రవీంధర్, అక్కెనపెల్లి సురేంధర్, ఇనగంటి రమ, దేవాదాయశాఖ, జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ శ్రీ రవికిషన్, ఉప పధాన అర్ధకులు శ్రీ నేరేళ్ళ శ్రీనివాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆర్యవైశ్య సత్రం కోశాధికారి జక్కు దేవేందర్,



తిరుమల సేవా గ్రూప్ ఆర్గనైజర్ దిగంబర్ రావు సభ్యులు, కరీంనగర్ ధర్మపురి, లక్షెటిపేట సేవకులు, ఇతరులు, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది. పోలీస్ సిబ్బంది మరియు దేవస్థాన అర్చకులు %ఽ% సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రవి కిషన్, ధర్మపురి దేవస్థాన సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ అలువాల, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ళ శ్రీనివాసాచార్యులు, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసా చార్య, దేవస్థానం మాజీ చైర్మన్ రాజేందర్ అక్కనపల్లి, మాజీ ధర్మ కర్త గునిశేట్టి రవీందర్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, దిగంబర్ నేతృత్వంలోని తిరుమల సేవా గ్రూప్ సభ్యులు, కరీంనగర్, ధర్మపురి, లక్సెట్టిపెట వ్యాపారులు, పోలీసులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## కూరగాయల సాగుకు ప్రభుత్వం ప్రొత్సాహం

**పెద్దపల్లి మార్చి 25 (ప్రజా మంటలు) :** ధర్మారం మండలం పత్తిపాక గ్రామ శివారులో రైతు కనకట్ల సత్తయ్య వేసిన వంకాయ తోటను పరిశీలించిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, రైతు తన 20 గుంటల భూమిలో వంకాయ, బీరకాయ తదితర కూరగాయల సాగు చేయడాన్ని ప్రశంసించారు.ఇదే రైతులు మండలంలోని స్వశక్తి సంఘాల మహిళలు ముందుకు వస్తే కూరగాయల సాగుకు ప్రభుత్వం నుండి ప్రోత్సాహాన్ని అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు





ధర్మపురి సింగిల్ విండో సర్వ సభ్య సమావేశం లో తెలంగాణ లో రబీ లో పండిన వరి ధాన్యం ను సింగిల్ విండో ల ద్వారా భారత ప్రభుత్వమే కొనుగోలు చేయాలని గౌరవ ప్రధాన మంత్రి కి విజ్ఞప్తి చేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించడమైనది.

## ఏడుపాయల పుణ్యక్షేత్రంలో రథం ఏర్పాటుకై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రూ.5 లక్షల విరాళం

**మెదక్ మార్చి 25 ప్రజా మంటలు:** ఏడుపాయల పుణ్యక్షేత్రంలోని వనదుర్గా మాత రథం ఏర్పాటుకై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, తన ఎమ్మెల్సీ వేతనం నుండి రూ.5 లక్షల విరాళం ఆలయ కమిటీకి మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి సూచన మేరకు అందజెసారు. మెదక్



లోని ప్రముఖ పుణ్య క్షేత్రం ఏడు పాయలలోని వనదుర్గా మాత ఆలయంలో నూతన రథం ఏర్పాటుకై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రూ.5 లక్షల విరాళం చెక్కును అందజేశారు. అమ్మవారి మీద అచంచలమైన భక్తితో ఉడతా సాయంగా తన వంతుగా, ఎమ్మెల్సీ వేతనం నుండి రూ.5 లక్షల విరాళం అందిస్తున్నట్లు ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఎమ్మెల్సీ కవిత మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డితో కలిసి ఏడుపాయల పుణ్యక్షేత్రంలోని వనదుర్గా మాతను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

### మార్కెట్లో బహుళ ప్రజాదరణలో

# పుష్ప మేనరిజం

'బాహుబలి' సినిమా తర్వాత ఆ స్థాయిలో బాలీవుడ్‌లో జెండా పాతిన సినిమా 'పుష్ప'. ఐకాన్ స్టార్ అల్లుఅర్జున్ హీరోగా క్రియేటీవ్ జీనియస్ సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం బాలీవుడ్ బాక్సాఫీస్ దగ్గర ప్రభంజనం సృష్టించింది. ఎలాంటి ప్రమోషన్లు లేకుండా బాలీవుడ్‌లో ఈ చిత్రం 100కోట్ల మార్కును అందుకుంది. ఈ చిత్రంలో బన్నీ తన నటన, మేనరిజంతో ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాడు. సినీప్రముఖుల నుంచి క్రికేటర్లు, రాజకీయ నాయకుల వరకు ఈ చిత్రంలోని డైలాగ్స్, పాటలను రీల్స్‌లలో తెగవాడుకున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం సెకండ్ పార్టు చిత్రీకరణ జరుపకుంటుంది.

'పుష్ప' సినిమా ఎంత హిట్టయిందో అందులో పాటలు కూడా అంతే హిట్టయ్యాయి. ముఖ్యంగా 'ఊ అంటావా..' పాట యూట్యూబ్‌లో సంచలనం సృష్టించింది. సమంత గ్రేసింగ్ స్టెప్స్, అందాల ఆరబోతకు



యూత్ ఫిదా అయ్యారు. అయితే చిత్ర బృందం ముందుగా ఈ పాట కోసం బాలీవుడ్ బ్యాటి దిశాపటానిని సంప్రదించారట. కానీ పటానీ ఈ పాటను చేయడానికి అసహనం వ్యక్తం చేసిందట. దాంతో మేకర్స్ సమంతను సంప్రదించారట. ఇదిలా ఉంటే పుష్ప సెకండ్ పార్టులో కూడా ఊ అంటావా మాదిరి లాగానే స్పెషల్ సాంగ్ ఉండబోతుందట. ఈ పాటలో నర్తించడం కోసం మేకర్స్ మళ్లీ దిశాపటానిని సంప్రదిం చారట. ఊ అంటావా పాటకు వచ్చిన క్రేజ్ చూసి పటాని పార్ట్-2లో స్పెషల్ సాంగ్ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని సమాచారం. దీనిపై అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. ఎర్ర చందనం స్మగ్లింగ్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రంలో మలయాళ స్టార్ ఫాహాద్ ఫాజిల్ ప్రతినాయకుడి పాత్రలో నటించాడు. రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించింది.గతేడాది డిసెంబర్‌లో విడుదలైన 'పుష్ప' రూ.365కోట్ల గ్రాస్ కలెక్షన్లను సాధించి నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది.

## ఐశ్వర్య-ధనుష్‌ల కలయిక ఇక కలేనా?

ఐశ్వర్య రజనీకాంత్ ధనుష్ తో కలిసే ఛాన్స్ లేదన్న విషయంపై సైలెంట్ గా క్లారిటీ ఇచ్చేసింది. జనవరి 17న ధనుష్, ఐశ్వర్య విడిపోతున్నట్లు ప్రకటించారు. ఈ ప్రకటన వారి అభిమానులతో పాటు సౌత్ మొత్తాన్ని షాక్‌కు గురి చేసింది. అయితే ధనుష్ తండ్రి మాత్రం ఇవి కేవలం కుటుంబ కలహాలని, త్వరలోనే ఈ జంట కలుస్తారని సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. ఆ తరువాత వీరిద్దరూ సోషల్ మీడియా వేదికగా పలకరించుకోవడం, ధనుష్ తన మాజీ భార్యను ఫ్రెండ్ అంటూ అభివర్ణించడం, ఐశ్వర్య తన పేరుకు చివర ధనుష్ అనే పేరును తొలగించకపోవడం చూసి అంతా వీరిద్దరూ కలుస్తారని భావించారు. సూపర్ స్టార్ రజినీకాంత్, ధనుష్ అభిమానులు ఈ స్టార్ కపుల్ కలవాలని కోరుకున్నారు. కానీ తాజాగా అందరికీ షాక్ ఇచ్చింది ఐశ్వర్య. సోషల్ మీడియా ఖాతాలలో తన పేరుకు ఇన్నాళ్లూ యాడ్ చేసుకున్న ధనుష్ అనే పేరును తొలగించేసింది. దీంతో ఐష్, ధనుష్ మళ్ళీ కలుస్తారని వస్తున్న వార్తలకు సైలెంట్ గా ఫుల్ స్టాప్ పెట్టేసింది ఐష్. 18 ఏళ్ళ వైవాహిక జీవితానికి ముగింపు పలికిన ఈ జంట ఇకపై కలిసే అవకాశం లేదనే విషయాన్నీ మొత్తానికి చెప్పకనే చెప్పేసింది. ప్రస్తుతం ఐశ్వర్య తన పూర్తి ఫోకస్ మొత్తం డైరెక్షన్ పైనే పెట్టినట్లు తెలుస్తోంది. తాజాగా ఆమె బాలీవుడ్‌లో ఓ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నట్లు ప్రకటించారు.



## ఒకేరోజు విడుదలవుతున్న రవితేజ,నిఖిల్ సినిమాలు

ఒకేరోజు మాస్ మహారాజ రవితేజ, యంగ్ హీరో నిఖిల్ నటిస్తున్న సినిమాలు రిలీజ్ కాబోతున్నాయనేది తాజా సమాచారం. 'క్రాక్' సినిమా తర్వాత వరుసగా క్రేజీ ప్రాజెక్ట్స్ లైన్‌లో పెట్టిన రవితేజ గత నెలలో 'ఖిలాడి' చిత్రంతో వచ్చాడు. అయితే, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్‌గా మిగిలింది. ప్రస్తుతం 'రామారావు ఆన్‌డ్యూటీ', 'ధమాకా', 'రావణాసుర', 'టైగర్ నాగేశ్వర రావు' సినిమాలతో పాటు మెగాస్టార్ చిరంజీవి, బాబీ కాంబోలో రూపొందుతున్న మెగా 154లో నటిస్తున్నాడు. ఇక నిఖిల్ 'అర్జున్ సురవరం' మూవీతో హిట్ అందుకున్నా.. కరోనా కారణంగా తన నెక్ట్స్ సినిమాలు రెండూ షూటింగ్ దశలోనే



ఆగిపోయాయి. థర్డ్ వేవ్ తర్వాత నిఖిల్ ఆ రెండు చిత్రాలను పూర్తి చేస్తున్నాడు. 'కుమారి 21 ఈ' ఫేమ్ పల్నాటి సూర్య ప్రాతాప్ దర్శకత్వంలో నటిస్తున్న '18 పేజెస్', చందు మొండేటి దర్శకత్వంలో రూపొందుతున్న కార్తికేయ సీక్వెల్ నిఖిల్ నుంచి రానున్నాయి. ఈ రెండు సినిమాలలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్. కాగా, రవితేజ నటిస్తున్న 'రామారావు ఆన్‌డ్యూటీ' జూన్ 17వ తేదీన థియేటర్స్‌లో రిలీజ్ కాబోతోంది. అయితే, తాజా సమాచారం ప్రకారం నిఖిల్ '18 పేజెస్' మూవీ కూడా అదే రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. ఇదే నిజమైతే ఈ హీరోలిద్దరూ బాక్సాఫీస్ వద్ద పోటీపడటం ఖాయం.

## సైలెంట్ అయిన సాయిపల్లవి

నేచురల్ బ్యూటీ సాయి పల్లవి క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తన సహజమైన నటన, అద్భుతమైన డ్యాన్స్‌తో ఇటూ ప్రేక్షకులను, అటూ దర్శక-నిర్మాతలను ఫిదా చేస్తోంది. ఎక్కడా గ్లామర్ పాత్రల జోలికి పోకుండా కేవలం నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రల్లోనే నటిస్తూ తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. సినిమా సినిమాకు తన నటనను మెరుగు పరుచుకుంటూ దూసుకుపోతోందీ చిన్నది. పాత్ర కోసం ఎంత దూరమైనా వెళ్తుంది. ఇక ఇటీవలె శ్యామ్ సింగరాయ్‌లో దేవదాసి పాత్రలో నటించి ఆకట్టుకుంది. కొద్ది రోజుల క్రితం 'ఆడవాళ్లు మీకు జోహార్లు' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సందడి చేసింది. అయితే ఆ తర్వాత బయట ఎక్కడా కనిపించలేదు. ఆమె సినిమాలకు సంబంధించిన అప్‌డేట్స్ కూడా ఏం లేకపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం సాయిపల్లవి చేతిలో విరాటపర్వం మినహా మరే సినిమా లేదు. దీంతో అసలు సాయిపల్లవి ఇప్పుడేం చేస్తుంది అన్న సందేహం మొదలైంది. శ్యామ్ సింగరాయ్ తర్వాత ఆమె సినిమాలకు సంబంధించి ఎలాంటి అప్‌డేట్స్ లేకపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారిపోయింది. ఇంత ఫ్యాన్ బేస్ ఉన్న హీరోయిన్ హఠాత్తుగా కనిపించకపోవడం, సినిమా అప్‌డేట్స్ ఏవీ ఇవ్వకపోవడంతో అసలు ఏం జరిగిందనే అనుమానం మొదలైంది. ఎంత పెద్ద స్టార్ హీరో అయినా పాత్ర నచ్చకపోతే సినిమాకు నిర్మొహమాటంగా నో చెప్పేస్తుంది. ఈ కారణంగానే సినిమాలు చేయట్లేదేమో అంటూ నెటిజన్లు భావిస్తున్నారు.



## నేటు థియేటర్లలోకి ఆర్‌ఆర్‌ఆర్

### ప్రచార కార్యక్రమాలకు తోడు భారీ కటౌట్లు

దర్శక ధీరుడు ఎస్ ఎస్ రాజమౌళి భారీ కటౌట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లుకొడుతూ వైరల్ అవుతోంది. ఆయన దర్శకత్వంలో రూపొందిన భారీ పాన్ ఇండియా సినిమా ఆర్‌ఆర్‌ఆర్. శుక్రవారం ఈ సినిమా థియేటర్స్‌లోకి రాబోతోంది. ఇప్పటికే దీనిపై పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. భారీగా ప్రచార కార్యక్రమాలు చేపట్టారు. బాహుబలి లెవల్లో దీనిని నిర్మించారని ప్రకటించారు. ఈ నేపథ్యంలో థియేటర్స్ వద్ద భారీ కటౌట్స్ పెట్టడం..అది కూడా దర్శకుడు రాజమౌళి భారీ కటౌట్‌ను పెట్టడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. జూనియర్ ఎన్టీఆర్, మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ హీరోలుగా రూపొందిన ఆర్‌ఆర్‌ఆర్ బాగా హైప్ క్రియేట్ చేసింది. అయితే, ఎప్పుడూ కూడా హీరోలకు సంబంధించిన కటౌట్స్‌ను తమ అభిమానులు థియేటర్స్ వద్ద పెడుతుంటారు. కానీ, హైదరాబాద్ సుదర్శన్ 35 ఎంఎం వద్ద ఆర్‌ఆర్‌ఆర్ దర్శకుడు రాజమౌళి భారీ కటౌట్ పెట్టడం ఆసక్తికరం. ఇప్పుడు అందరూ దీని గురించే మాట్లాడుకుంటూ ఈ కటౌట్‌కు సంబంధించిన ఫొటోలను నెట్టింట షేర్ చేస్తూ వైరల్ చేస్తున్నారు.




## ఆర్‌ఆర్‌ఆర్ టిక్కెట్లు సోల్డ్ ఔట్

### డిస్ట్రిబ్యూటర్లే బ్లాక్‌లో అమ్ముతున్నారని ఆరోపణలు

రౌద్రం రణం రుధిరం'.. ఇప్పుడు ఎక్కడ చూసినా ఆర్‌ఆర్‌ఆర్ మేనియా కనిపిస్తుంది. సినీ అభిమానులందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న ఆర్‌ఆర్‌ఆర్ సినిమా ఎట్టకేలకు శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. బాహుబలి తర్వాత రాజమౌళి చేపట్టిన ప్రాజెక్ట్ కావడం, ఎన్టీఆర్, రామ్‌చరణ్ వంటి స్టార్ హీరోలు నటిస్తుండటంతో ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. 2018 నవంబర్ 11న ప్రారంభమైన ఈ సినిమా కరోనా కారణంగా పలుమార్లు వాయిదా పడిన సంగతి తెలిసిందే. సుమారు నాలుగేళ్ల కష్టం అనంతరం ఆర్‌ఆర్‌ఆర్ ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్‌కు రెడీ అయ్యింది. అయితే ఈ సినిమా గురించే కాకుండా ఆర్‌ఆర్‌ఆర్ టికెట్ రేటు కూడా మీడియాలో చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్‌లో సుమారు అన్ని థియేటర్లలో టికెట్లను డిస్ట్రిబ్యూటర్లు బ్లాక్ చేశారని సినీ ఫ్యాన్స్ మండిపడుతున్నారు. మల్టీప్లెక్సుల్లోనూ టికెట్స్ బ్లాక్ చేయడంతో కొనుగోలు చేయలేకపోతున్నామని చెబుతున్నారు. గత వారం రోజులుగా ట్రై చేస్తున్నా టికెట్స్ అందుబాటులో లేవని ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఆర్‌ఆర్‌ఆర్ ఎఫెక్ట్ నేపథ్యంలో డిస్ట్రిబ్యూటర్లు బ్లాక్‌లో ఒక్కో టికెట్‌ను రూ. 3వేలకు అమ్ముకుంటున్నట్లు తెలుస్తోంది.



## వెంకట్ ప్రభు డైరెక్షన్‌లో నాగచైతన్య

నాగచైతన్య - వెంకట్ ప్రభు మూవీ ఫిక్స్ అయింది. ప్రస్తుతం నాగ చైతన్య నటించిన థాంక్యూ, బాలీవుడ్ మొదటి సినిమా లాల్ సింగ్ చద్దా రిలీజ్‌కు రెడీ అవుతున్నాయి. ఇటీవలే డిజిటల్ ఎంట్రీ ఇచ్చిన చైతూ 'దూత' అనే వెబ్ సిరీస్ చేస్తున్నాడు. ప్రస్తుతం ఇది షూటింగ్ దశలో ఉంది. 'మనం' ఫేమ్ విక్రమ్ కుమార్ రూపొందిస్తున్నారు. ఈ క్రమంలోనే నాగ చైతన్య తమిళ దర్శకుడితో ఓ ప్రాజెక్ట్ చేస్తున్నాడు. తాజాగా ఈ విషయాన్ని దర్శకుడు వెంకట్ ప్రభు ఓ ఇంటర్వ్యూలో అధికారికంగా వెల్లడించాడు. ఇక ఈ సినిమాలో చైతూ సరసన పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించనుందని సమాచారం. అంతేకాదు, పరశురామ్ పెట్లా, విజయ్ కనకమేడల, కిషోర్ తిరుమల, రాహుల్ సంకృత్యాన్ లాంటి దర్శకులను చైతు లైన్‌లో పెట్టినట్టు కూడా తెలుస్తోంది.



## వందకోట్ల రెమ్యూనరేషన్ జాబితాలో అజిత్

సౌత్ సినిమా పరిధి పెరిగింది. కొంతకాలం నుంచి సినిమాపై పెట్టే పెట్టుబడి, అలాగే హీరోల రెమ్యూనరేషన్ కూడా భారీగా పెరిగిందని చెప్పొచ్చు. ప్రస్తుతం స్టార్ హీరోలంతా 50 కోట్లకు పైగా రెమ్యూనరేషన్ తీసుకుంటున్నారన్న వార్తలు తరచుగా చూస్తూనే ఉన్నాము. అయితే మన స్టార్స్ లో 100 కోట్లు రెమ్యూనరేషన్ గా అందుకునే హీరోలు కూడా ఉన్నారు. ఆ జాబితాలో ఇప్పుడు కోలీవుడ్ స్టార్ అజిత్ కుమార్ కూడా చేరిపోయినట్టు తెలుస్తోంది. తాజాగా తమిళ మీడియాలో అజిత్ తన నెక్ట్స్ మూవీ కోసం పారితోషికంగా రూ.105 కోట్లు అందుకుంటున్నారని టాక్ నడుస్తోంది. విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో అజిత్ 62వ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ పై అధికారిక ప్రకటన వచ్చేసింది. తమిళ మీడియా కథనాల ప్రకారం ఈ సినిమా కోసం అజిత్ భారీ రెమ్యూనరేషన్ ను తీసుకుంటున్నాడని టాక్ నడుస్తోంది. కాగా ఇటీవల అజిత్ హీరోగా నటించిన 'వలిమై'



విడుదలై తమిళంలో మంచి వసూళ్లు రాబట్టింది. మిగతా భాషల్లో 'వలిమై'కి పెద్దగా రెస్పాన్స్ రానప్పటికీ కోలీవుడ్ లో మాత్రం బాగా రాణించింది. ఇక తమిళంలో ప్రస్తుతం విజయ్, అజిత్ కుమార్ ఇద్దరూ టాప్ స్టార్స్. వీరిద్దరి సినిమాలకు సౌత్ లో మంచి మార్కెట్ ఉందన్న విషయం తెలిసిందే.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com